
# www.appgv.org

**appgv.email@gmail.com**



# ప్రార్ధన

సమస్తాన్ని తనలో కలిగి ఉండి

సమస్తమూ నిండిఉన్న

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని

నా యజమానిగా స్వీకరిస్తున్నాను.

సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా

నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.

నా సమస్తానికి ప్రభువు అయిన

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి

నా కృతజ్ఞతలు


గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త: ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్‌సింగ్

గిరిధర్‌వాణి సత్యవర్ష

9-62-77, డైన్ స్ట్రీట్,

ఇస్లాంపేట, విజయవాడ-1

ఫోన్: 0866-3294745



Copy Rights Reserved



వెల : రూ. 25/-

పోస్టేజీ అదనం

ఈ సంచిక ప్రాప్తిస్థానము

శ్రీ బి. గిరిధర్ సింగ్,

గిరిధర్‌వాణి సత్యవర్ష 9-62-77,

ఇస్లాంపేట, విజయవాడ-520 001. :0866-3294745, 6545745

గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్: 08645-273373

website : www. giridharvani.org

email : info @ giridharvani.org- giridharvani@ yahoo.co.in


## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం

## పుస్తక పరిచయం

ప్రతి సంవత్సరము ఆషాఢశుద్ధ ఏకాదశి నుండి బహుళ విదియ వరకు ఆదిగురు బ్రహ్మోత్సవాలు "గిరిధర్ వాణి ఆనంద నందనము"లో జరుపబడతాయి. అలా 2007వ సంవత్సరములో జరిగిన ఆదిగురు బ్రహ్మోత్సవాలలో గిరిధర్‌వాణి ప్రతి జీవిని "God" అని గుర్తించింది. తన దివ్యత్వాన్ని ఎలా ఆస్వాదించాలో ప్రతి జీవికి తెలియ జేసింది. 2008వ సంవత్సరములో జరిగిన ఆదిగురు బ్రహ్మోత్సవాలలో గిరిధర్‌వాణి "స్వధర్మము" అనే ఆయుధాన్ని ప్రసాదించింది. దేవుడు అనగానే మనకు గుర్తుకు వచ్చేది చేతిలో ఆయుధాన్ని ధరించి వుండటం. మరి ప్రతి జీవి "God" అని ప్రకటించిన గిరిధర్‌వాణీనే వారికి "స్వధర్మము" అనే ఆయుధాన్ని ప్రకటించింది. "స్వధర్మము" అంటే ఏమిటో అది ఆయుధంలా ఎలా ఉపయోగపడుతోందో, జీవికి తెలియచెప్పారు. ఆ విషయాలని ఈ పుస్తకములో పొందుపరచటం జరిగింది. చదివిన ప్రతి జీవికి, చదవటం పూర్తయ్యేలోపు వారి చేతిలో "స్వధర్మము" అనే ఆయుధం తప్పక ఉంటుంది.

# స్వధర్మము

**1st Day:**

**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై!**

ప్రతి జీవి భగవంతుడి నుండీ విడివడినది కాబట్టీ, ప్రతి జీవి భగవంతుడి అంశే కాబట్టీ, గిరిధర్‌వాణి ప్రతి జీవిని "భగవంతుడు" అనే గుర్తించింది. ప్రతి జీవిని భగవంతుడిగానే ప్రకటించింది. ప్రతి జీవికి "You Yourself God" అని ప్రబోధిస్తోంది. ఆశ్రయించిన ప్రతి జీవికీ, ఆ జీవి యొక్క divinity ని ఎలా ఆస్వాదించాలో మెలకువలు నేర్పిస్తోంది.

ప్రతి జీవికి, ఆ జీవి యొక్క divinity తో అనుసంధానం చేయిస్తోంది ప్రళయ కారకులైన గిరిధర్‌వాణి.

భగవంతుడు అనగానే మనకు గుర్తుకువచ్చేది ఏదైనా ఒక సాకార రూపం. ఆ రూపాన్ని గమనిస్తే, ప్రతి రూపంలో కూడా ఏదో ఒక ఆయుధం ఉండటం గమనింపులోకి వస్తుంది.

మరి మనమూ, ప్రతి జీవినీ భగవంతుడు అని గుర్తించాము కదా! మరి ఈ భగవంతుడికి కూడా ఆయుధము కావాలి కదా! "మీరే భగవంతుడు" అని గుర్తించి,



ప్రకటించిన గిరిధర్‌వాణీనే మీకు **ఆయుధము** ఏమిటి అన్నది గుర్తించి ఇస్తోంది. ఆ ఆయుధమే : **స్వధర్మము.**

ప్రతి జీవి, తను ఏ విధమైన పెడత్రోవ పట్టకుండా తనదైనటువంటి దివ్యత్వాన్ని ఆస్వాదించటానికి, ఆ ఆస్వాదనకు ఏవిధమైన అంతరాయం రాకుండా చూసుకోవడానికి ఆయుధంగా ఉపయోగపడుతుంది ఈ **స్వధర్మము.**

ముందుగా ఈ 'స్వధర్మము' అంటే ఏమిటో తెలుసుకుందాం. అది ఎలా 'ఆయుధము'గా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. ఆ ఆయుధాన్ని ఎలా వాడాలో మెలకువలు నేర్చుకుందాం.

**స్వధర్మము:** కేవలం భగవంతుడిని మాత్రమే feel అవడాన్ని స్వధర్మము అంటారు.

భగవంతుడు అంటే ఏంటో మరొకసారి గుర్తు తెచ్చుకుని, వారికి ఎలా ఆస్వాదించాలో నేర్చుకుందాం.

ఏ భేదము లేకుండా ప్రతి చోటా uniform గా వ్యాపించబడిన energy యే భగవంతుడు (సర్వవ్యాపి)

ప్రతి విషయానికి ఆధారమైన వాడు భగవంతుడు (సర్వాధారుడు) సమస్తాన్ని తనలో కలిగి వున్నవాడు భగవంతుడు.

సమస్తంలో ఉంటూ కూడా సమస్తంతో బంధాన్ని కలుగిక అతీతంగా ఉన్నవాడు భగవంతుడు. అలాగే ప్రతి జీవిలో కూడా శక్తి, యుక్తి రూపమైన divinity భగవంతుడు.

ప్రతి చోటా ఏ హెచ్చుతగ్గులూ లేకుండా వ్యాపించబడ్డ భగవంతుడు, ప్రతి జీవికి అత్యంత చేరువలో ఆ జీవి యొక్క శక్తి, యుక్తుల రూపంలో అందుబాటులో ఉన్నాడు. అలా అందుబాటులో ఉన్న భగవంతుడిని ఆస్వాదిస్తూ, ఆనందిస్తూ ఉండటమే

జీవి స్వధర్మము. స్వధర్మము అంటే భగవంతుడిని ఆస్వాదించటం అనుకొన్నాం. భగవంతుడు అంటే ఏమిటో గుర్తు చేసుకున్నాం. ఇప్పుడా భగవంతుడిని ఎలా ఆస్వాదించాలో తెలుసుకుందాం. ఆస్వాదనలో మెళకువలు తెలుసుకుందాం. మొదటి దశ నుండీ చివరి దశ వరకూ ఒక్కోమెట్టు తెలుసుకుంటూ ఎక్కుదాం.

**సద్బుద్ధి కలిగి ఉండాలి.**

సద్బుద్ధి అనగా స్వధర్మమును ఆచరించాలని బుద్ధి కలిగి ఉండటం. స్వధర్మము అంటే ఏమిటో, దాని వివరాలు పూర్తిగా చెప్పకుండానే starting లోనే స్వధర్మమును ఆచరించాలనే బుద్ధి కలిగి ఉండాలని చెప్తూ, కమిట్ చేయిస్తున్నారు అనుకోవద్దు. జీవి స్వధర్మాన్ని ఆచరించాలి అనుకుంటేనే, ఈ మార్గాన్ని విశ్వసిస్తేనే చెప్పే ప్రతి మర్మము కూడా జీవికి అన్వయించబడుతుంది. చెప్పాక, ఆలోచించి, నిర్ణయించుకుని, adopt చేసుకోవాలని అనిపించి ప్రయత్నిస్తే "సాధన" అనే భారాన్ని మోయాల్సి వస్తుంది. అదే మీరు ఈ క్షణమే స్వధర్మాన్ని ఆచరిస్తాను అనుకుంటే చెప్పే ప్రతీ మర్మము పంటబట్టి, వినటం పూర్తయిన క్షణంలోనే చేతిలో ఫలము ఉంటుంది. <u>యోగ్యత ఏంటో ప్రాప్తికి పూర్వం తెలియదు.</u> అంటే ఏ అర్హత ఉంటే, ఏ ఫలము ప్రాప్తిస్తుందో అంచనా వేయలేం. ప్రాప్తించిన తర్వాతనే, ఈ అర్హత ఉండబట్టి ప్రాప్తింప బడినది అని confirm చెయ్యగలము.

"గిరిధర్‌వాణి" స్వధర్మాన్ని ఆచరించి, భగవంతుడిగా వెలుగొందుతూ, తన divinity తో అఖండమైన ఆస్వాదనా సంబంధాన్ని కలిగి ఉంది. ఈ అఖండమైన ఆస్వాదన "గిరిధర్‌వాణి"కి స్వధర్మాచరణతోనే లభించింది. తనకు లభించిన అఖండమైన, పరిపూర్ణమైన ఆస్వాదనకు అర్హత స్వధర్మము అనే ఆయుధం వల్ల కలిగింది అని గిరిధర్‌వాణి ఫలాన్ని పొందాక గుర్తించింది.

అలా ఫలాన్ని పొందాక, దాని ప్రాప్తికి కావాల్సిన యోగ్యతను confirm గా



తెలుసుకుని, ఆ మార్గాన్ని ఆశ్రితులకు సూచిస్తోంది గిరిధర్‌వాణి. ఫలాన్ని అందించే మార్గము కాబట్టి ఏ ఆలోచనా లేకుండా మార్గాన్ని adopt చేసుకోమని సూచిస్తున్నారు గిరిధర్‌వాణి. మంచి ఫలాన్ని ఇచ్చే విత్తనాన్ని, ఆ ఫల సారాన్ని అనుభవిస్తున్న వారు ఇస్తే మనము ఏ ఆలోచనా లేకుండా మన తోటలో నాటి ఫలాన్ని ఆస్వాదిస్తాము కదా! ఒకరి తోటలో విరగ కాస్తున్న చెట్టు విత్తనం తెచ్చి నిస్సందేహంగా మన తోటలో నాటుతాం కదా!

అందుకే ఇప్పుడు చెప్పబోయే 'మర్మము' అనే విత్తనాలను నిస్సందేహంగా స్వీకరిస్తే ఫలవంతం అవ్వటం ఖాయం. సముద్రాన్ని- అలలని ఎలా విడదీయలేమో, అలా జీవికి- జీవి divinity కి విడదీయరాని బంధం ఏర్పడాలంటే స్వధర్మాన్ని ఆచరించాలనే సద్బుద్ధిని కలిగి ఉండాలి.

అంతా విన్నాక, అచ్చెరువొంది, నిజమే అనిపించి అప్పుడు adopt చేసుకోవటానికి ప్రయత్నిస్తే-

విత్తనాలు ఏరి, జల్లుకుని, పెంచుకుని, కాపలా ఉండి, పంట చేతికి వచ్చాక ఏ పిట్టా తినకపోతే నువ్వు ఆస్వాదిస్తావు. లేదా ఆస్వాదన time వచ్చేసరికి అలసిపోయి విశ్రాంతి తీసుకుంటావో చెప్పలేం. విశ్రాంతి తీసుకుంటూ, శ్రమ లేదుగా ఇదే ఆస్వాదన అనుకుని నీ divinity ని కాక విశ్రాంతిని ఆస్వాదిస్తావో చెప్పలేం. అందుకనే స్వధర్మము ఆచరించాలి అనే సద్బుద్ధిని కలిగి ఉండాలి తొలిదశలోనే.

స్వధర్మాన్ని ఆచరించాలి అనే సద్బుద్ధి కలిగి ఉండటం మొదటిమెట్టు.

సద్బుద్ధి విత్తనం లాంటిది.

**2. అఖండము, పరిపూర్ణము అయిన భగవంతుడిని యజమానిగా స్వీకరించాలి.**

ప్రతి జీవీ భగవంతుడు అన్నప్పుడు, మళ్ళీ భగవంతుడిని యజమానిగా స్వీకరించటం ఏమిటి? వేరే ఏ భగవంతుడిని యజమానిగా స్వీకరించాలి? అసలు ఎందుకు స్వీకరించాలి? అన్న ప్రశ్నలు రావడం సహజం.

వాటికి సమాధానం.

ప్రతి జీవీ భగవంతుడే. కానీ ప్రతిక్షణం విడిపడకుండా, పూర్తిగా తన భగవత్ తత్వంలో జీవి నిలబడి ఉండట్లేదుగా! జీవి తన మనస్తత్వంలో పడి నిజతత్వంలో నిలబడి ఉండలేక పోతున్నారు. జీవిలోనూ divinity ఉంది. జీవికి అతీతంగా కూడా భగవంతుడు ఉన్నాడు. ఆ అతీత భగవంతుడు అఖండుడు, పరిపూర్ణుడు. ఆ అఖండ, పరిపూర్ణ పరబ్రహ్మ అయిన భగవంతుడిని యజమానిగా స్వీకరించాలి ప్రతి జీవి.

ప్రతి జీవికి అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ యజమాని. యజమానిగా అఖండ పరిపూర్ణ పరబ్రహ్మని ఎలా స్వీకరించాలి? యజమాని అంటే ఏమిటి?

సమాధానం:

మన సొంత ఆలోచనతో నడిచి మన మనస్తత్వంలో, మన విషయాలలో ఇరుక్కోకుండా, నిజతత్వంలో నడవాలి అంటే ఆ నిజతత్వం తెలియాలి. తెలిపేవారు కావాలి. కాబట్టి నిజ తత్వాన్ని బోధించే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మను యజమానిగా స్వీకరించాలి. మనల్ని నిరంతరం నిజతత్వంలో నిలిపేవారు యజమాని. యజమాని మనకు తెలపాలంటే మనము వారికి తెలియచెప్పే అవకాశం ఇవ్వాలి.

"భగవంతుడా! నాకు ఇది కావాలి, అది కావాలి. ఈ పని చేయి, చేస్తే నీకు ఇది ఇస్తా!" అని ఎప్పుడు మనము భగవంతుడికి ఏదో ఒకటి చెప్తాం. మనం చెప్పేది చేయమంటాం. చేయకపోతే పార్టీ మార్చేస్తాం. అంతేకాని భగవంతుడు మనకి ఏమి నేర్పించాలనుకున్నాడో, దేనికి మనలను పుట్టించాడో ఆలోచించం. భగవంతుడిని ఇప్పటిదాకా మన అవసరాలు తీర్చే యంత్రంలాగా, సేవకుడిలాగా చూసాం.



కానీ ఈ క్షణం నుండీ మన వాగుడు ఆపి, ఆయన స్వరాన్ని వినే ప్రయత్నం చేద్దాం! ఆ ప్రయత్నంలోని భాగమే భగవంతుడిని యజమానిగా స్వీకరించడం

భగవంతుడు సర్వాధికారి. ఆయనకు సమస్తమూ సమకూడి జరుగుతుంది. అందుకే ఆయనకు ఏ శ్రమా ఉండదు. అలాంటి భగవంతుడిని యజమానిగా స్వీకరించి, ఆయన grip మనమీద ఉండనిస్తే, ఆయన plan మనలో execute అవనిస్తే మనకూ ఏ శ్రమా లేక సమస్తమూ సమకూడి జరుగుతుంది. భగవంతుడిని యజమానిగా స్వీకరించటం వల్ల అంత గొప్ప లాభం, విశేష విజయం కలుగుతాయి.

భగవంతుడిని యజమానిగా స్వీకరించాం అని నోటి మాటతో అంటే సరిపోదు.

"తండ్రీ! నన్ను నీ ఇష్టం వచ్చినట్లు మలచుకో! నాపై నా ప్రభావం కాక నీ ప్రభావం పడనీ! నీ భావం నాలో ఫలించనీ!" అని మనల్ని మనం భగవంతుడికి అప్పజెప్పుకోవటమే భగవంతుడిని యజమానిగా స్వీకరించటం.

మనం భగవంతుడిని యజమానిగా స్వీకరించినా, మన జీవిత విధానంలో పడి తిరిగి సొంత ఆలోచనలతో ప్రవర్తిస్తూ, ఆ ప్రవర్తన గమనింపులోకి రాగానే తిరిగి పై ప్రార్థనతో మనలను మనం భగవంతుడికి అప్పచెప్పుకోవటమే.

మనం నోటిమాటతో, ఒక చిన్న ప్రార్థనతో మనలను మనం అప్పచెప్పుకోగానే భగవంతుడు మన ప్రార్థన విని మన యజమానిగా ఉంటాడా? అంటే: తప్పక ఉంటారు. ప్రతి జీవి సుఖంగా, సంతోషంగా divinity లో నిలిచి ఉండే వారియొక్క శక్తి, యుక్తులలో తనని తను చూసుకుని మురిసిపోవాలనేగా భగవంతుడు సృష్టిని సృష్టించింది. ఆయన ఉద్దేశమే అది కాబట్టి తప్పక జీవి ప్రార్థన విని జీవికి యజమానిగా ఉంటారు. యజమానిగా ఉండమని మనం అడిగాం వెంటనే ఆయన ఒప్పుకున్నారు.

**ఇప్పుడు మనకు కలిగే లాభం:**

మన యజమాని ఒకరు ఉన్నారు. ఆయన మన మంచిచెడ్డలు చూసుకుంటారు. ఇంక "నేను నా గురించి చింతించక్కర్లేదు" అని గుర్తించిన మనసు సంకల్పించటం, సందేహించటం మానేస్తుంది. మన గురించి మనం ఆలోచించి ప్రతిదీ శల్య పరీక్ష చేసి నిర్ణయం చేసుకోవాల్సిన అవసరం మనకు ఇప్పుడు లేదుగా! ఎందుకంటే మన గురించి ఆలోచించే సర్వాధికారి, సర్వసత్తాతో ready గా ఉన్నారు!

సంకల్ప, వికల్పాలకు మనసు క్రమేణా దూరం అవుతుంది.

ఇలా సంకల్ప, వికల్పాలకు దూరమైన మనసు చైతన్యంతో అభిముఖం అవుతుంది.

చైతన్య ఆధారులు చైతన్యధారీ భగవంతుడే కదా! అంటే సంకల్ప వికల్ప రహితమైన మనసు భగవంతుడి సాన్నిధ్యంలోకి వస్తూవుంటుంది. అంటే మనం యజమానిగా స్వీకరించిన ఆ అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ పరిచయం మొదలు అవుతుంది.

యజమానిగా స్వీకరించడం వల్ల, ఆయనతో పరిచయం ఏప్రయత్నం లేకుండా, ఏ అర్హత (టిక్కెట్) లేకుండానే జరుగుతోంది. ఆయన పరిచయం అయితేనేగా ఆయనని ఆస్వాదించగలం. కాబట్టి ఆస్వాదన అనే స్వధర్మము ఆచరించగల్గాలి అంటే భగవంతుడిని యజమానిగా స్వీకరించటం అత్యవసరం. సద్బుద్ధి విత్తనం అయితే, యజమానిని ఒప్పుకోవటం ఆ విత్తనానికి కంచె లాంటిది. ఆస్వాదన- అనే ఫలాన్ని ఇప్పించే "స్వధర్మము" అనే చెట్టుకు సద్బుద్ధి విత్తనం అయితే, ఆ విత్తనానికి కంచె అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ.

(మొదటి రోజైన ఈ రోజు సద్బుద్ధి అనే విత్తనాన్ని నాటి, యజమానిని కంచెగా పెట్టాం. ఆ విత్తనం ఎలా మొలకెత్తి, ఫలాన్ని ఇస్తుందో మిగతా రోజులలో తెలుసుకుందా!)



2nd day:-

నిన్న విత్తనం నాటాం. కంచె వేసాం! ఇక తర్వాత ఏమి చేయాలో ఎలా చేయాలో ఈరోజు తెలుసుకుందాం!

**3. యజమానికి శరణాగతి చేయాలి.**

సద్బుద్ధి అనే విత్తనం నాటి, యజమానిని కంచె లాగా పెట్టుకున్నాం. విత్తనం నాటగానే, నీళ్ళు పోయాలి, ఎరువు వేయాలి కానీ ముందే కంచె వేయటం ఎందుకు అంటారా?

పోసిన నీళ్ళు, ఎరువు కూడా వృధా కాకుండా తగు మోతాదులో విత్తనానికి అందేలా చూసేది యజమానే! యజమాని లేకపోతే విత్తనం పెరగటానికి వాతావరణం మీద ఆధారపడాల్సి వస్తుంది. అందుకే ఎవరి మీద ఆధారపడకుండా ముందే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మను యజమానిగా స్వీకరించి ఆయన మీద ఆధారపడటానికి సిద్ధం అయ్యాము.

ఇక తర్వాత విషయానికి వస్తే:

మనం యజమానిగా స్వీకరించిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు శరణాగతి చేయాలి.

ఈ మాట వినగానే ముందుగా వచ్చే సందేహం: యజమానిగా స్వీకరించడం అంటే శరణాగతి చేసినట్లు కాదా?

ఈ సందేహానికి సమాధానం: యజమానిగా స్వీకరించడం అంటే శరణాగతి చేసినట్లు కాదు. యజమానిగా స్వీకరించడం అంటే, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మను గుర్తించి వారికి మనలను అప్పచెప్పుకోవటం.

శరణాగతి చేయడం అంటే, యజమాని అయిన అఖండ పరిపూర్ణ ఆశీర్వాదం మనకు ఫలించేలా మసలడం.

**యజమానిగా స్వీకరించడం వల్ల భగవంతుడు మనతో చైతన్య దశలో ఉంటే, శరణాగతి చేయడం వల్ల మనము భగవంతుడితో చైతన్య దశలో ఉంటాము.** భగవంతుడు మనయందు, మనము భగవంతుడి యందు నిలిచి ఉండటమే భాగ్యము కదా! ఈ శరణాగతి వల్ల, స్వధర్మము అనే వృక్షము కంచెలోనే పెరుగుతుంది.

"శరణాగతి" అన్నమాట పుట్టినప్పటినుంచీ విన్న మాటలాగా, ఆచరిస్తున్న మార్గంలాగా కనిపిస్తున్నా దాని నిజ అర్థం ఎవరికీ తెలియబడలేదు.

దానిని గురించి పూర్తిగా తెలుసుకుందాం!

## 1. శరణాగతి ఎవరికి చేయాలి?

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు చేయాలి. అంటే యజమానికి చేయాలి. అసలు శరణాగతి ఎవరికి చేయాలి అన్న విషయంలోనే చాలామంది పప్పులో కాలు వేస్తారు.

భగవంతుడికి శరణాగతి చేయాలి. అందరిలోనూ భగవంతుడు ఉన్నాడు కాబట్టి అందరికీ శరణాగతి చేసేస్తారు. ఎవరు ఏది చెప్పినా బాబా చెప్పారు అని స్వీకరిస్తారు. అందరికీ బాబాకు చేసిన మర్యాద చేసి అడుగులకు మడుగులు ఒత్తుతారు.

ఎవరు ఏది చెప్పినా బాబానే చెప్పారు అని పాటించి అవస్థల పాలై "ఇలా చేసారు ఏంటి బాబా" అని భగవంతుడినే నిలదీస్తారు. కాబట్టి శరణాగతి ఎవరికి చేయాలి అన్న విషయంలోనే పూర్తి అవగాహన ఉండాలి. శరణాగతి అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు చేయాలి. **ఎందుకంటే అందరిలో భగవంతుడు ఉన్నా, అందరూ భగవంతుడిలో సదా ఉండరు కదా!** భగవంతుడిలో సదా ఉంటే, భగవంతుడిగా



సదా ఉంటే మన యజమానికి మనం శరణాగతి చెయ్యాలి.

చెట్టు, పుట్ట రాయి, రప్ప, జంతువులు, మనుషులు, దేవతా స్వరూపాలు వీటికి కాదు శరణాగతి చెయ్యాల్సింది. వీటన్నిటికీ ఆధారుడైన సర్వాధారుడిని శరణాగతి చెయ్యాలి.

## 2. శరణాగతి ఎందుకు చేయాలి?

మనం మన జ్ఞానంతో పూర్తి స్థాయిలో భగవంతుడిని తెలుసుకోలేం. మన అవగాహనకు వచ్చినంత మేరకు భగవంతుడిని అర్థం చేసుకుంటాం. భగవంతుడు positive అని positive నే స్వీకరిస్తాం. లేదా భగవంతుడు మంచి-చెడులకు అతీతుడని మనమూ అతీతంగా ఉండాలని అనుకుని శూన్యము అయిపోతాం. లేదా భగవంతుడు చైతన్య స్వరూపుడు అనుకుని చైతన్యంగా ఉండాలని ప్రతీ దానిలో involve అవుతూ ఎప్పుడూ ఏదో ఒక action లో ఉంటాం. లేదా చర్య చేయకూడదు అనుకుని సాక్షిగా ఉంటాం. ఇలా ఏదో ఒకటి మాత్రమే మనము నిలబెట్టుకోగలం. ఒక కొత్త విషయం అందగానే పాతదాని మనము నిలుపుకోలేము. భగవంతుడు అనంతుడు, నిత్యనూతనుడు. ఆయన గురించి మనకు ఎప్పుడూ ఏదో ఒక విషయం అందుతూనే ఉంటుంది. అందింది నిలుపుకునే ప్రయత్నంలో ముందుది మరిచిపోతాం. లేదా అన్నీ కలిసిపోయి ఏ స్థితీ ఒంట బట్టదు. భగవంతుడు సమస్తాన్నీ కలిగి సమస్తంలో ఉంటూ అతీతంగా ఉన్నాడు. ఆయన దేనినీ వదలలేదు, అన్నీ కలిగి ఉన్నాడు. అలాగే దేనినీ పట్టుకోనూ లేదు!

మనము అయితే సమస్తాన్నీ కలిగి ఉంటాం లేదా అతీతంగా ఉండగలం కానీ ఏకకాలంలో రెండూ చెయ్యలేం. ఎప్పుడు ఎలా కావాలో అలా ఉండలేం.

అందుకే యజమానికి శరణాగతి చేయాలి.

అప్పుడు నిత్య నూతనుడైన భగవంతుడి ప్రతిక్రియా మనలోనూ ఫలిస్తుంది.

శరణాగతి మనలను సాధన నుండీ విడుదల చేస్తుంది.

శరణాగతి మనలకు comfort ని ఇస్తుంది.

3. శరణాగతి అంటే ఏమిటి?

**శరణాగతి అంటే:** ఎప్పుడూ అణిగి మణిగి ఒక బానిసలాగా ఏ చైతన్యమూ లేకుండా పడి ఉండడము కాదు. ఏది ఎదురైనా ఇది బాబాదే అనుకుని లొంగిపోయి మనం అభాసుపాలవుతూ, మన యజమానికి చిన్నతనం తీసుకురావటం కాదు. మధన పడుతూ, బాబా కోసం ఆ బాధను త్యాగం చేయటం కాదు. కోరిక తీరలేదని అనిపిస్తున్నా ఆ బాధని, కోరికని త్యాగం చేయటం కాదు.

**శరణాగతి అంటే:** యజమానిని పనిచేసుకోనీయటం. యజమాని చేస్తున్న పనిని గుర్తించటం. ఆ పని వల్ల అసలు ఏ బాధనూ కలిగి ఉండక పోవటం. కోరిక కలిగి ఉండక పోవటం. యజమాని ప్రభావం నీ మీద పడనీయటం శరణాగతి. బాధపడుతూ, ఆ బాధను బాబాకోసం త్యాగం చేయటం శరణాగతి కాదు. అసలు బాధే దరిచేరకుండా ఉండటం శరణాగతి. కోరిక తీరలేదని దిగులు వస్తే ఆ దిగులును బాబా కోసం త్యాగం చేయటం కాదు శరణాగతి. అసలు కోరికే పుట్టకుండా ఉండగల్గడం శరణాగతి.

"తల్లక్రిందులుగా వేలాడదీసినా ఆనందం రావాలి" అంటారే అది శరణాగతి (సచ్చరిత్రలో విషయం)

అంటే భగవంతుడిని యజమానిగా స్వీకరించిన మన జీవితాన్ని, మిగతా వారి జీవితాలతో పోల్చి చూస్తే ప్రతీది తలక్రిందులుగా కనిపిస్తుంది. వారు plan వేసి దాన్ని అమలు చేసుకుంటారు. వారు అనుకొన్నది వారు సాధించుకుంటారు. వారికి కావాల్సినది వారి పద్ధతిలో ఏర్పర్చుకుంటారు. చివరికి వారి చర్యల ఫలాన్ని



వారే అనుభవిస్తారు.

కానీ భగవంతుడిని యజమానిగా స్వీకరించిన మనము, భగవంతుడి మీద ఆధారపడతాం. plan మీద కాదు. ఒకవేళ plan వేసినా మనం దానికి edict అయిపోతామని బాబా దానిని ఫలించనివ్వరు. బాబా మన సంతోషానికి కన్నా మేలుకి ప్రాధాన్యత ఇస్తారు. మనం ఏదైనా ఆశిస్తే అది మనకి మేలు కలిగేది అయితేనే బాబా చేస్తారు. మనం పరంధామంలో ఉంటే పక్కవారు స్వర్గంలో ఉన్నట్లు కనిపిస్తుంది. మనం భగవంతుడితో ఉంటే మిగతావారు కర్మఫలాలతో ఉంటారు. తలక్రిందులుగా ఉన్న ఈ స్థితిని చూస్తూ కూడా సంతోషంగా ఉండగల్గాలి.

మనం ఏమిటి ఇలా ఉన్నాం అన్న తలంపు రాకపోవటమే శరణాగతి.

మనకు బాబా చేస్తున్న మేలు వల్ల సంతోషాన్ని పొందటమే శరణాగతి.

మనలో ఏదో కావాలన్న కోరిక కాకుండా, కోరకుండా దొరికిన భగవంతుడిని చూసి గర్వపడగలగటం శరణాగతి. భగవంతుడు మన యజమాని అని ఏ క్షణములోనూ బలహీనపడి బెంబేలు ఎత్తకుండా ఉండటం శరణాగతి. అందరికీ యజమాని భగవంతుడే అని, ఎవరిపై పెత్తనం చేయకుండా ఉండటం శరణాగతి.

అందరికీ తీర్పు తీర్చేది భగవంతుడే అని, ఎవరి తప్పు ఒప్పులు ఎంచక పోవటం శరణాగతి.

**యజమాని ఏ స్థితిలో ఉండమంటే ఆ స్థితిలో ఉంటూ, వదిలేయమన్నది వదిలేయటం శరణాగతి.** అంతేకానీ "ఎన్నో సంవత్సరాలు కష్టపడి, ఎంతో శోధించి తెలుసుకున్న విషయాలు, వాటిని వదలను" అనటం శరణాగతి అనిపించుకోదు. స్వర్గభోగాలు అనుభవించేవారిని చూసినప్పుడు ఏ కదలికా లేక పోవటం, ఒకవేళ కదలినా ఆ కదలిక తనకు ఉన్న పరంధామాన్ని గుర్తు చేసేది గానే ఉండాలి. అది

శరణాగతి. కోరిక అని, తలంపు అని, ఆశ అని, ఆశయం అని ఏదీ పుట్టనివ్వకపోవటం శరణాగతి.

ఒక్క ముక్కలో చెప్పాలంటే–

యజమానిని చూసుకుంటూ, ఏ క్షణంలోనూ బలహీన పడకపోవటం శరణాగతి. మనకు జరుగుతున్న మేలుని సంతోషంగా స్వీకరించటం **శరణాగతి.**

4. శరణాగతి ఎలా చెయ్యాలి?

అల వచ్చినప్పుడే కదా తలవంచుతాం! మన కన్నా గొప్పవానికే తలవంచాలి! దర్జాగా ఉండి యజమాని వచ్చినప్పుడే లేచి నిలబడాలి!

★ పొంతన లేకుండా చెప్పినట్లు వుందా! వివరంగా చెప్పాలంటే - ఏ సేవకుడైనా తన పని తను చేసుకుంటూ ఉండి యజమాని వస్తే లేచి నిలబడతాడు. అలాగే మనము మన యజమాని ఎదురైనప్పుడు ఆయన మాటను పాటిస్తూ ఉండాలి. యజమాని ఎప్పుడూ ఎదురు అవుతూనే ఉంటారు. కానీ మనం ప్రతిసారీ గుర్తిస్తామో లేదో కదా! అందుకనే ఎదురైనప్పుడు ఆయన మాట మనలో ఏల నివ్వాలి అంటున్నాం. నిరంతరం యజమానిని గుర్తించగల్గే మహాభాగ్యం మనకు కలిగిన రోజున నిరంతరమూ ఆయన మాట మనలో ఏల నివ్వాలి.

★ శరణాగతిలో ఉన్నాం అని దద్దమ్మల్లాగా ఏమీ తెలియనట్లు కాక, అన్నీ తెలిసున్న వాళ్ళు పని చేసినట్లే చెయ్యాలి. ఎందుకంటే మనకి తెలియకపోవచ్చు, తెలివి లేక పోవచ్చు కానీ మన యజమానికి సర్వమూ తేటతెల్లమే కదా!

★ అందుకే మనం అన్నీ తెలిసిన, యజమాని కలిగిన వాళ్ళలాగా దర్జాగా ఉండి అన్నీ తెలిసిన యజమానికి అవకాశమిస్తే ఆయన చేసుకుంటారు. మనం మన యజమాని మీద ఆధారపడినవారం అవుతాము.



★ అలాగే ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఆ సమస్యకు కాక దానిని పరిష్కరించే భగవంతుడికి తలవంచాలి. అంటే సమస్యలో పడి దుఃఖించకుండా, సమస్యకి తలవంచక బాబాకి తలవంచాలి. "మా సమస్యకు ఏదో ఒక రూపంలో మేమే కారణం అయి ఉంటాం తండ్రీ! మమ్మల్ని బయటపడేసేది మీరే!" అని అప్పచెప్పుకోవాలి. అంతేకాని సమస్య ఎలా వచ్చిందని శోధిస్తూ దానికి లొంగకూడదు. సమస్య మనకన్నా చిన్నది. ఎలా అంటే జీవికి ఉన్నతంకాల పరిమితి, సమస్యకు లేదుగా.

★ భగవంతుడు మనకన్నా పెద్దవాడు. ఎలా అంటే ఆయన కాలాతీతుడు. కాబట్టి మనం మనకన్నా పెద్దవాడైన భగవంతుడికే తలవంచాలి.

★ అలాగే ఏదైనా జటిల సమస్య పరీక్షలా ఎదురైనప్పుడు, ఇది భగవంతుడే తీయగలడు అని తలవంచాలి. సమస్యకి కారణం శోధించే కన్నా పరిష్కారకర్త అయిన భగవంతుడిని ఆశ్రయించాలి. మన యజమాని దగ్గర "ప్రభూ! నీవే నా మార్గదర్శివి" అని లొంగిఉంటే నీకు మార్గమే కాదు గమ్యాన్ని దర్శింపచేస్తారు. మనముందు ఎంత జగన్నాటకం జరుగుతున్నా సరే మనం మిన్నకుండి ఆ జగన్నాటక సూత్రధారి యొక్క చతురతను చూడాలి. అంతేకాని ఏదో ఒక పక్షానికి వత్తాసు పలకకూడదు. జగన్నాటకంలో ఉన్నా మనలని నడిపించేది, బయట పడేసేది యజమాని అని ఉండాలి. బాబా నువ్వు పోషించమన్న పాత్రే కదా అని లీనమయి పోకూడదు.

ఏదైనా విషయాన్ని భగవంతుడు ఎలా deal చేస్తున్నాడో చూడాలి. ఏ గొప్పతనానికీ లొంగక, ఆ గొప్పకి కారణమైన బాబాకి లొంగాలి.

బాబా ఆశీర్వాదాన్నైనా పదే పదే గుర్తుచేస్తూ blackmail చేసినట్లు కాక, ఆశీర్వదించిన బాబానే పదే పదే గుర్తుంచుకోవాలి.

★ ఇలా చెయ్యాలి శరణాగతి.

గిరిధర్‌వాణి అనుభవించి complete అయినా, జీవికి చెప్పేటప్పుడు "మనమూ" అంటూ చెప్తారు. అంటే శరణాగతి చేసే వారిలో ఎప్పుడూ తనని తాను ఉంచుకుంటోంది గిరిధర్‌వాణి. అలాగే పొందిన విజయాలను కూడా "నేను పొందాను" అనక గిరిధర్‌వాణి పొందింది అంటారు. అంటే గిరిధర్‌వాణీగా ఉంటూ, గిరిధర్ వాణీ ఆశ్రయించిన వారిగా ఉంటూ, గిరిధర్ వాణీకి సాక్షిగానూ ఏకకాలంలో ఉంటున్నారు. శరణాగతి ఫలితం ఇది.

**5. శరణాగతి వలన ఫలితం:**

**శరణాగతి వలన, మనకు, నిత్యనూతనుడైన మన యజమానికీ ఏ విధమైన కాలమూ అడ్డుపడక వారి దగ్గర పుట్టిన ప్రతీదీ మనలోనూ తత్‌క్షణమే ఫలిస్తుంది.**

అంటే సత్యము, ఆశీర్వాదం, సంతోషం, ఆనందం, వినోదం, చైతన్యం ఏదైనా వారి దగ్గర పుట్టిన వెంటనే ఆ క్షణంలోనే మనలోనూ reflect అవుతుంది. శరణాగతి లేకపోతే భగవంతుడి విషయం మనకి చెప్పినా అర్థమవ్వటానికి యుగాలు పడుతుంది adopt అవటానికి సాధన చెయ్యాల్సి ఉంటుంది. అందుకే శరణాగతి ఉంటే కాలము, సాధన అడ్డుపడదు.

★ **భగవంతుడి దగ్గర పుట్టిన ప్రతీదీ ఆ క్షణములోనే మనలోనూ ఫలించటమే శరణాగతికి నిదర్శనం.** అలా కాలాన్ని, సాధనను జయించగలం. శరణాగతి విత్తనం నుంచి వచ్చిన వేరు లాంటిది. చెట్టు వేర్లతో నీరు పీల్చుకుంటూ తను తనుగానే ఎదిగిపోతుంది. అలాగే మనం యజమానికి లొంగివుంటూ, మనం మనంగా కూడా ఆయనలాగే ఎదిగి కనిపిస్తూ ఉంటేనే ఆయనకు మజా!

★ వేర్లు ఎంతగా దృఢంగా ఉంటే ఆ మొలక అంత గొప్ప వృక్షం అవుతుంది. కాబట్టి శరణాగతి ఎంత దృఢంగా ఉంటే స్వధర్మము అనే వృక్షం అంత strong గా ఉంటుంది.



★ సద్బుద్ధి అనే విత్తనానికి, యజమానిని కంచెగా పెట్టినప్పుడు, ఆ విత్తనంలోంచి వచ్చిన మొలకే శరణాగతి.

★ నీలో ఉన్న divinity, unlimited అవ్వటానికి ప్రాధాన్యం ఇవ్వటమే divinity కి చేస్తున్న శరణాగతి. అఖండ పరిపూర్ణ పరబ్రహ్మాని యజమానిగా స్వీకరించటం వల్ల, ఆ యజమాని పరిచయం ఏర్పడుతుంది. అంటే యజమాని పరిచయం ఏర్పడుతుంది. అంటే యజమాని సామీప్యం లభిస్తుంది. **శరణాగతితో ఏకకాలంలో భగవంతుడిలోని కదలికను reflect చేసుకుంటూ సారూప్యాన్ని పొందవచ్చు.** ఆయన లక్షణాలన్నీ అదే నిమిషంలో మనలోనూ reflect అవటంతో మనమూ ఆ లక్షణాలతోనే ఒప్పుతూ ఉంటాం. ఏ సాధనా లేకుండా, అసలు ఏ విషయమూ తెలియకుండానే యజమానిలా ఉంటూ అప్పుడు ఇదే కదా యజమాని లక్షణం అని తెలుసుకుంటూ, ఏ plan లేకుండా, ఏ తలంపూ అడ్డు పడకుండా, ఎప్పటికప్పుడు యజమానిని తనలో, reflect చేసుకుంటూ, spontanious గా స్పందించేవాడే శరణాగతిలో ఉన్న జీవి.

★ **శరణాగతిలో ఉన్న జీవి spontaneous గా సత్యాన్ని ప్రకటించి నిరూపిస్తుంది.**

సద్బుద్ధి మనలని జీవిగా నిలబెడితే, యజమానిగా బాబాను స్వీకరించడం వల్ల, జీవికి సాన్నిధ్యం లభిస్తే, శరణాగతి వల్ల జీవికి బాబా సారూప్యం లభిస్తుంది.

3rd day

**సద్బుద్ధి అనే విత్తనానికి, యజమానిని కంచెగా వేసి, శరణాగతి అనే వేరుని రానిద్దాం. తర్వాత ఏమి అవుతుందో చూద్దాం.**

**4. సమదృష్టి కలిగి ఉండాలి:**

★ జీవికి ఒకటి చెప్తే మరొకటి అర్థం అయ్యే ప్రమాదం ఉంది. శరణాగతి యజమానికే

చెయ్యాలి. ఎందుకంటే అందరిలోనూ భగవంతుడు ఉన్నా, వారు నిరంతరమూ భగవంతుడిలో ఉండరు కాబట్టి అని చెప్పుకున్నాము.

★ ఈ మాట వక్రంగా అర్థం అయ్యే ప్రమాదమూ ఉంది. ప్రతిజీవి భగవంతుడిలో నిరంతరమూ ఉండదా అని అందరినీ చిన్నచూపు చూడటం start అవుతుంది. ఎవరు ఎక్కువసేపు బాబాలో ఉన్నారా అని వెదకడం, చర్చించడం, అంచనాలు, తీర్పులు మొదలు అవుతాయి. ఎక్కువ, తక్కువలు ఏర్పాటు చేసుకుంటాము. Rules, regulations frame చేసుకుంటాము. బాబాలో ఉండాలని, ధర్మాన్ని, మార్గాన్ని ఏర్పర్చుకుని అక్కడ కొట్టుకుంటూ ఉంటాము.

★ కానీ ఈ తేడా మనకు రాకుండా మన యజమాని మనలను కాపాడుతున్నారు. యజమాని కంచెలాగా ఉంటారు. అంటే ఇదే. దేన్నీ తోటలోకి జొరబడనివ్వరు. అలాగే ఈ misunderstanding లో మనం పడకుండా మనకి మరింత మర్మాన్ని చెప్తున్నారు. ఆ మర్మమే **"సమదృష్టి కలిగి ఉండాలి"** అన్నది.

★ సమదృష్టి అంటే:- అందరూ సమానమే అన్న దృష్టి. అందరూ ఎలా సమానమవుతారు? అంటే అందరికీ ఆధారం భగవంతుడే కదా! ఎవరు ఎంత వీరులైనా ఆ వీరత్వానికి ఆధారం భగవంతుడు కదా!

కాబట్టి దేనిని చూసినా చిన్న- పెద్ద తేడాలు కాక వాటికి ఆధారమైన భగవంతుడిని చూడాలి. జీవిని, అతని అందాన్ని, గుణాన్ని, స్థితిని చూస్తే అవి మనలో ఈర్ష్య, ద్వేషము, మోహము, జుగుప్స లాంటి imprints వేయవచ్చు. కానీ ఆ అందానికి, గుణానికి, స్థితికి, ఆఖరికి ఆ జీవికి కూడా ఆధారమైన భగవంతుడిని చూస్తే మనపై వారి ప్రభావం పడుతుంది. మనలోనూ భగవంతుడి ముద్రలే పడతాయి.

★ ఇలా అన్నిటికీ ఆధారమైన, అందరిలో ఉన్న భగవంతుడిని చూడటం వల్ల మనకు



ప్రతి క్షణం మన యజమానే దర్శనం ఇస్తారు. వారి దర్శనంతో మన ఇంద్రియాలు క్రమపద్ధతిలో ఉంటాయి. అంతఃకరణ correct direction లో ఉంటుంది. ఎంతో సాధనతో కానీ set కానీ ఇంద్రియాలు, అంతఃకరణ ఈ సమదృష్టితో set అవుతాయి.

★ **అందరిలో ఉన్న భగవంతుడినే చూడటం అంటే, అందరినీ భగవంతుడిలానే చూస్తున్నాం అంటే అందరినీ సమంగా చూస్తున్నాం ఇదే సమదృష్టి** అందరిలోనూ భగవంతుడినే చూస్తున్నాం. కానీ స్వీకరించేది మాత్రము మన యజమాని అయిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మానే. అంటే అందరూ ఒకటే అని సమదృష్టి కలిగి ఉన్నా ఎవరితోనూ ఏ transactions చేయకూడదు. అందరినీ భగవత్ స్వరూపాలుగా గౌరవించటం వరకే, ఇచ్చి పుచ్చుకోవటాలు లేవు. ఇక్కడ ఈ విషయం సదా గుర్తుండాలి.

★ ఇక్కడ మరో సందేహం రావచ్చు.

మన యజమాని సందర్భానుసారంగా, మనకు సహాయం చేయటానికి ఎవరిలో నుండైనా స్పందిస్తారు కదా! మరి ఎవరి వద్దా transactions చేయవద్దు అంటే సహాయానికి వచ్చిన యజమానిని తిరస్కరించినట్లు కదా! మన యజమానిని ఎలా గుర్తు పట్టాలి? వారి సహాయాన్ని నిరంతరం ఎలా పొందాలి?

★ ఈ ప్రశ్నకు సమాధానం:

మనం శరణాగతి అన్న section ని పూర్తిగా అర్థం చేసుకుని adopt చేసుకుంటే, శరణాగతి result అయిన భగవంతుడికి మనకు మధ్య దూరం లేకపోవటం జరుగుతుంది. అంటే మన యజమాని ఏ రూపంలో వచ్చినా, వారికి సహాయం చేయాలి అన్న ఉద్దేశం కలుగగానే ఆ క్షణంలోనే మనకి ఆ సహాయం అందుతుంది. దానికి ఏ కాలమూ, సాధనా అడ్డురాదు.

★ కాబట్టి సహాయానికి వచ్చిన యజమానిని గుర్తించి, స్వీకరించటం కూడా సహజంగా జరుగుతుంది. ఆ సహాయం మనకు అప్పటికప్పుడే అందుతుంది.

★ వారు ఏమి చెప్తున్నారో అది శరణాగతిలో ఉన్న మనకి 'కీ' ఇచ్చినట్లు అయి వారు చెప్పిన దానిని follow అయిపోతూ ఉంటాం. తూ.చా. తప్పకుండా. అంటే శరణాగతి అన్నవేరు correct గా ఉంటే సమదృష్టి అనే కాండం బాగా పెరిగి శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది.

★ కాబట్టి, అందరూ బాబా అని గౌరవించటం వరకే, స్వీకరింపు లేదు అంటే బాబాను కోల్పోతాం అన్న భయం లేదు. స్వీకరింపు ఎలాగూ లేదు. transactions లేవు మరి ఎందుకు అందరిని బాబాగా చూడటం? అంటే దానికి కారణాలు:

1. ఇందాక చెప్పుకున్నట్లు అందరిని బాబాగా చూడటం వల్ల, ఆ జీవి యొక్క విషయాల్లోకి వెళ్ళాం. దాంతో మనకి imprints పడవు. అరిషడ్వర్గాలు చెలరేగవు.
2. ఇంద్రియాలు బాబానే చూస్తుంటాయి.
3. అంతఃకరణ దాని directions లో అది బాబాను చూస్తుంది.
4. అందరూ బాబాలే అని అంతటా బాబా చూడటం వల్ల నిరంతరం బాబానే గర్శనమిస్తారు. ముఖం తిప్పి ఎటు చూసినా బాబానే కనిపిస్తారు. బాబా దర్శనం మనకి జీవం లాంటిది కదా! ఆ జీవంతో మనం కళగా, సంతోషంగా ఉంటాము. రెట్టించిన ఉత్సాహంతో ఉంటాము. చైతన్యంతో మనసుకు పరిచయం అయి, దానిని వెంబడిస్తుంది. బుద్ధి గ్రహిస్తుంది. మొత్తం అంతఃకరణ దాని పని అది చేసుకుంటుంది. ప్రతి చోటా బాబానే చూస్తున్న మనసుకు ఏ అడ్డు పడక ఎప్పుడూ చైతన్యానికి అభిముఖంగా ఉంటాడు. జీవి నిరభిమాని అవుతుంది. జీవి సదా శరణాగతిలో ఉంటుంది.



★ ఎక్కడ చూసినా బాబానే కనిపిస్తూ, బాబానే లోకంగా మారిపోయిన జీవి బాబా లోకంలో ఉన్నట్లే ఉంటుంది ప్రతిక్షణం. జీవి సాలోక్యంలో ఉన్నట్లు fell అవుతుంది. సాలోక్యాన్ని ఇప్పించే ఈ సమదృష్టి ఎన్నో సాధనలకన్నా విశేషమయినది. శరణాగతి అన్న వేరు బలంగా ఉంటే, సమదృష్టి అనే కాండం దృఢంగా ఉంటుంది. వేరు బలంగా ఉండి, కాండం దృఢంగా ఉంటే చెట్టుకు ఏ తెగులు పట్టదు. అది ఎలాగో చూద్దాం!

**5. "మాయ" అనే తెగులుకు మందు తెలుసుకోవాలి.**

★ మాయ అంటే: లేని దానిని మనతో అనుభవింప చేసేది. అంటే దుఃఖం, బాధ లాంటి negative విషయాలే కాక positive విషయాలు కూడా లేనివే. ఈ లేని విషయాలను మాయ మనచే అనుభవింప చేస్తుంది. ఉన్నది భగవంతుడు ఒక్కడే. ఆ భగవంతుడి నుంచీ దూరమవ్వటం కూడా లేనిదే. లేని వియోగాన్ని కూడా మాయ మనచే అనుభవింప చేస్తోంది.

★ మాయకు జన్మస్థానము: "ఇది నాకంటే వేరైనది" అన్న మన ఆలోచన. "అంతా కలుపుకు పోవాలి" అన్న మన తలంపు. ఏదైనా సరే మనకన్నా వేరుగా ఉంది అనిపిస్తే అక్కడే మాయ పుడుతుంది. మనకన్నా 'మెరుగ్గా వుంది' అన్నా, 'తక్కువగా ఉంది' అన్నా వేరుగా అనిపించినట్లే. లేదా అంతా బాబానే అని కలుపుకు పోయినా కర్మ ఫలాలు transactions అయి బాబాను కాక వాటిని అనుభవిస్తాం. దేనినీ వేరు అనకూడదు, దేన్నీ నాది అని కలుపుకోకూడదు. అంతా బాబా అనాలి, యజమానిని reflect అవ్వనివ్వాలి. అప్పుడు మాయ లేదు. మనకు భగవంతుడికి gap రాదు.

★ ఏ గొప్పది చూసినా "దానికి ఆధారం భగవంతుడు, నేను ఆ భగవంతుడిని యజమానిగా కలిగి ఉన్నాను" అనుకోవాలి. అప్పుడు ఆ గొప్పతనానికి ఆధారమైన

మన బాబానే కన్పిస్తారు కానీ ఆ గొప్పతనం మనకి లేనట్లు, మననుంచీ వేరు అయినట్లు కనిపించదు. మాయ పుట్టదు. మనం యజమానికి విడం కాము.

★ ఏ సమస్యను, వివాదాన్ని చూసినా "వారికి పరిష్కారాన్ని బాబా చూపిస్తారు. వారికి బాబా స్వాంతనను చేకూరుస్తారు. ఆ బాబా నా కాపరి కాబట్టి నాకు ఎప్పుడూ ఏ విషాదాన్ని అంటనివ్వరు" అనుకోవాలి. అప్పుడు ఆ విషాదం మనకు వేరుగా కనబడి భయపెట్టదు. మాయ పుట్టదు. మనం యజమానికి దూరం కాము.

★ శరణాగతిలో ఉంటే, సత్యం ఎలా దానంతట అది తెలియబడుతోందో అలాగే adoption దానంతట అది జరిగిపోతుంది కదా! అప్పుడు సత్యం మనకన్నా వేరుగా కనబడదు. మాయ పుట్టదు. మనకు, బాబాకు gap రాదు.

★ ఏ దేవతను చూసినా "సర్వ దేవతాధారుడు, సర్వ దేవతాధరుడు నా యజమానే కదా!" అనుకోవాలి అప్పుడు ఏ దేవతా నన్ను పూజించట్లేదని భయపెట్టదు. మాయ పుట్టదు. మనకు, బాబాకు gap రాదు.

★ బాబాను చూసినా "నా యజమాని ఆయన. నాకు, ఆయనకే సంబంధం కానీ నాకు వారి విషయాలతో పనిలేదు" అనుకుంటే భగవంతుడి విషయాలు వేరుగా కనపడటం మాయ పుట్టదం, మనం బాబాకు దూరమవ్వటం జరగదు.

★ కొంతకాలం ఇలా చేసిన తర్వాత, ఈ అనుకోవటాలు కూడా పోయి అంతా ఒకటిలాగే కనిపిస్తుంది. మాయ పుట్టనే పుట్టదు. అసలు మాయే లేకపోతే మనకి, భగవంతుడికి gap రానే రాదు. అంటే మనము ఎప్పుడూ బాబాతోనే కలిసి ఉంటాం. సాయుజ్యాన్ని అనుభవిస్తాము.

★ సద్బుద్ధి జీవిని నిలబెడితే, యజమానిగా బాబాను స్వీకరించడం వల్ల సాన్నిధ్యం, శరణాగతి వల్ల సారూప్యం, సమదృష్టితో మాయను అంతం చేయటం వల్ల



సాయుజ్యం లభిస్తున్నాయి.

★ సమదృష్టి దృఢంగా ఉంటే మాయను జయించవచ్చు. ఈ సమదృష్టి దృఢంగా ఉంటాలంటే శరణాగతి బలంగా ఉండాలి. బలమైన శరణాగతి అనే వేరుని ఆధారం చేసుకున్న సమదృష్టి అనే దృఢమైన కాండానికి మాయ అనే తెగులు పట్టదు.

★ ఎవరినైనా కుల పరంగా, వృత్తిపరంగా, ఐశ్వర్యపరంగా, వ్యక్తిత్వ పరంగా, ఆధ్యాత్మిక స్థితిగతుల పరంగా మన నుంచీ వేరుగా చూడకూడదంటే చూడకూడదు. అందరూ ఒకటే అని చెప్పడానికే దేవాలయాలలో అన్నదానాలు మొదలైన కార్యక్రమాలు చేసేది.

★ కానీ మనకు, పుట్టిన దగ్గరనుంచీ అన్నీ వేరుగా చూడటం నేర్పించారు. అసలు వెనక్కి తిరిగి చూసుకుంటే మనం ప్రతి క్షణమూ దేనినో ఒకదానిని మన నుంచీ వేరుచేసి చూస్తూనే ఉన్నాం. అలా అని ఇప్పుడు అన్నీ కలుపుకోండి అని చెప్పట్లేదు. సమదృష్టి కలిగి ఉండాలి. అందరినీ ఒకటిగా చూస్తూ, బాబాని reflect అవ్వనివ్వాలి.

★ అర్థం చేసుకుంటే మాయ అనే తెగులును చాలా తేలికగా జయించవచ్చు. సాయుజ్యాన్ని అనుభవించవచ్చు.

4th day: (విత్తనం నాటి, కంచె వేసి, వేరు వచ్చి, కాండం వస్తుండగా ఏ తెగులు రాకుండా ఎలా కాపాడుకోవాలో తెలుసుకున్నాం. ఇక తర్వాత విషయాలు తెలుసుకుందాం

6. చీడ పడుతుంది జాగ్రత్త!

మనం మాయను జయించటం ద్వారా సదా భగవంతుడితో విడివడకుండా



ఉండగల్గుతున్నాం. అంటే భగవత్ లక్షణాలను సదా మనలో reflect అయ్యేలాగా చూసుకుంటున్నాం. భగవంతుడిని reflect చేసుకోవడం ద్వారా మనం భగవంతుడిలాగా కనబడుతున్నాం, మనకి, బాబాకి తేడా లేకుండా ఉండగల్గుతున్నాం. కానీ ఈ సాయుజ్య ఆస్వాదనతో మనం సరిపెట్టుకోనక్కరలేదు. శరణాగతి అన్న వేరుతో మనము మనలోని divinity individual గా పెంచుకోవచ్చు. అలా బతికి ఉన్నంత కాలం ఎంత సాధ్యమైతే అంతగా divinityని పెంచుకొంటూ, ఆ divinityతో బాబా వద్దకు చేరవచ్చు. చేరిన తర్వాత ఆయన ఏమి చేస్తారు అన్నది ఆయన ఇష్టం. మనం మన యజమానికి ఇలా చేయమని నిర్దేశించలేం కదా! పరం సంగతి పరబ్రహ్మకు వదిలి, ఇహలోకపు ఆస్వాదనకు వస్తే బాబాను reflect చేసుకుంటూ సరిపెట్టుకోనక్కర్లేదు. శరణాగతి సహాయంతో మరింత ముందుకు వెళ్ళి ఆస్వాదించవచ్చు. శరణాగతిలో ఉంటూనే జీవి ఎదగవచ్చు.

అలా ఎదుగుతున్న జీవికి అనేక సమస్యలు రావచ్చు. అసలు అవి సమస్యలు, వాటినుండీ బయటపడాలి అనే ఆలోచనకూడా జీవికి రాకపోవచ్చు. మనకి తెలియకపోయినా మన యజమానికి సర్వమూ తేటతెల్లమేగా కాబట్టి ఆయన మనకు మన అవస్థలను విశదపరుస్తారు. యజమానికి మనం "నీ ఇష్టం వచ్చినట్లు మలచుకో" అని చెప్పుకోవడం వల్ల ఇదే లాభం. మనం ఆయనని reflect చేసుకుంటూ ఆయన నీడలాగా కాక ఆయనలా ఉండటమే ఆయనకు ఇష్టం. "నువ్వు నువ్వుగా ఎదగటమే" ఆయనకు ఇష్టం. ఆ పని చేసిపెట్టమని ఆయనకే అప్పచెప్పుకోవటము మరీ ఇష్టం. మనం ఆ పని చేసాము కాబట్టి మనమంటే ముచ్చటపడి మరీ మన ఎదుగుదలకు సహాయం చేస్తున్నారు బాబా. మాయకూడా విడదీయనంతగా బాబాతో కలిసి ఉన్నాం కదా. సాయుజ్యాన్ని అనుభవిస్తున్నాం కదా! ఇంతకన్నా గొప్పది ఇంకేమి ఉంది? అనవసరంగా ప్రయత్నిస్తున్నాము అని ఎవరికైనా అనిపించవచ్చు. కానీ ఇంకా ఉంది. సాయుజ్యాన్ని అనుభవిస్తూ మనం లేకుండా పోతాం. కొంతకాలానికి బాబాని చూస్తూ



మనం లేకుండా పోతాం. High voltage కి ఫిలమెంటు పేలిపోతుంది కదా! అలా అయిపోతాం! ఒక అవధూతలాగా మరింతే అప్పుడు మనకు ఆస్వాదన ఉండదుగా. మనం ఉండి ఆస్వాదిస్తేనే మనమూ నిత్యమూ నిజజీవితాన్ని జీవించినట్లు. కాబట్టి మనం మనలా ఉండాలి, తిరిగి శరణాగతిలో ఉండాలి. వృద్ధి పొందాలి. ఇది వినగానే ఒప్పుకోలేం. అన్ని మాటలు ఒకదానికి ఒకటి వ్యతిరేకంగా ఉంటాయి. మనం మనలా ఎదగాలి, శరణాగతిలో ఉండాలి. ఈ మాటలను నీరుని, నిప్పుని ఒకే శరీరంలో పెట్టి maintain చేస్తున్న యజమానికే సాధ్యం. మనం ఉండాలి, బాబాతో కూడి ఆనందించాలి అంటే మనకు కొన్ని మెళకువలు అవసరం.

శరణాగతిలో ఉంటూ, సమదృష్టిని కలిగి, మాయను జయించి బాబాను reflect చేసుకుంటున్నాం కదా! ఆ పని చేస్తూనే మళ్ళీ మనం మనలాగా ఉండగల్గే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో మనకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. కాండం నుంచీ అనేక కొమ్మలు ఏర్పడతాయి కదా. అవి చూడటానికి కొమ్మలా seperate గా కనబడినా కాండంతోనూ, తద్వారా వేరుతోనూ సంబంధం కలిగి ఉంటాయి. అప్పుడే వాటికి కావాల్సిన ఖనిజ లవణాలు అంది కొమ్మ బాగా పెరుగుతుంది. లేదంటే ఆ కొమ్మ అక్కడికి ఎండి పోతుంది. మనం కూడా వేరుతో, కాండంతో సంబంధం కలిగి కొమ్మలుగా ఎదగాలి అంటే, ఆ కొమ్మలకు వాటి రెమ్మలకు ఏ చీడ పట్టకుండా చూసుకోవాలి. ఆ చీడలు వాటికి మందులు తెలుసుకుందాం.

మొదటి చీడ దుర్బుద్ధి

1. దుర్బుద్ధి: స్వధర్మాన్ని ఆచరించాలనే సద్బుద్ధిని మనం కలిగి ఉండాలి అనుకొన్నాం. కానీ మనం ఎదిగే దశలో, ఆ ఎదుగుదలను ఆస్వాదిస్తూ అంచనా వేస్తూ ఆ సద్బుద్ధిని కోల్పోతాం. "నేను ఎలా ఎదుగుతున్నాను? పక్కవారి కన్నా fast గా develop

అవుతున్నానా? నా development కి తగ్గ post నాకు వచ్చినదా లేదా? నాకేమన్నా అన్యాయం జరుగుతోందా?" అని బుద్ధి అంతా యజమానిని కాక జీవి development గ్రహిస్తూ ఉంటుంది. నాకన్నా ఇతరులు develop అవకూడదు" అనిపిస్తుంది. ఆ సమయంలో మనకు మనము చేసేదే correct అనిపిస్తుంది. ఇతరులు ఏది చేసినా అందులో తప్పే కనిపిస్తుంది. ఎవరినైనా నిలదీసేంత అసహనం ఏర్పడుతుంది. "నాదొక్కటే correct" అని అందరితో వాదిస్తుంటాం. యజమాని ప్రభావం మనమీద పడకుండా ఆయనకి దూరం, దూరం అవుతూ ఉంటాం. ఇంకేంటి నేర్చుకునేది, ఇంకెంత కాలం నేర్చుకునేది అనిపిస్తుంది. ఇది చాలులే అని సరిపెట్టుకుంటారు. దాని తర్వాత step వేసే ప్రయత్నం చేయరు. కానీ మనం యజమానిగా స్వీకరించిన మన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ మనకు కంచెగా ఉన్నారు కాబట్టి మనలను దారి తప్పనీయరు. మనం ఎంత గింజుకున్నా మనలని ఆయన సరైన దోవలో పెట్టి తీరతారు. ఆయన చేసే పని ఏంటో, ఎలా సరిచేస్తారో తెలుసుకుందాం!

**దుర్బుద్ధికి మందు:** ఇలాంటి "దుర్బుద్ధి" అనే చీడ బారిన మనం పడతాము అని తెలుసుకుని, గుర్తుంచుకోవాలి. అప్పుడు చిత్తం మనం దుర్బుద్ధికి లోనవుతున్నప్పుడు మనలను హెచ్చరిస్తుంది. ఎప్పుడైనా అదమరచి దుర్బుద్ధి లొంగిపోతే, మనకు యజమాని చేసే హెచ్చరికైనా గమనింపులోకి రావాలి. ఆ గమనింపు రావాలంటే శరణాగతి strong గా ఉండాలి. సమదృష్టి ఉండాలి. అప్పుడు మనం పొరపాటు చెయ్యం, చేసినా బాబా పిలుపు వినబడుతుంది. వీటి అన్నింటి కన్నా దుర్బుద్ధి పాలవకుండా ఉండటానికి ఒక చిట్టి చిట్కా ఉంది. అదేమిటి అంటే **present లో ఉండటం.** మనం మన ఎదుగుదలని చూసుకుంటూ మురిసిపోబట్టే కదా బాబాని ఆస్వాదించటం మాని, మన ఎదుగుదలని ఆస్వాదిస్తూ నిరూపించటానికి బయలుదేరుతున్నాం. ముందు క్షణం దాకా మనం ఎంత ఉద్ధరింపబడ్డాం అని గమనించకుండా ప్రస్తుత క్షణంలో బాబా మనకి ఏమి చేస్తున్నారో అది చేయనిస్తూ,



చేస్తున్న బాబాను మనం ఆస్వాదించటమే. present లో వస్తున్న progress అయినా మనకి సంబంధం లేనిదే. present లో మనల్ని ఉద్ధరిస్తున్న మన యజమానితోనే సంబంధం. ఈ క్షణంలో ఉంటూ, ఉంటున్న ఆ క్షణాన్ని కూడా బాబాకు సమర్పించుకోవటమే దుర్బుద్ధి పాలు కాకుండా ఉండే చిట్కా. ఆ క్షణాన్ని బాబాను ఆస్వాదిస్తూ బాబాకు సమర్పించుకుంటూ ఆ క్షణంలో బాబాను ఎలా ఆస్వాదిస్తాము అంటే ఆయన మనలని ఎలా పెడితే ఆ క్షణంలో అలా ఉంటూ ఆస్వాదిస్తాము. అంతేకానీ ఆస్వాదన ఒక pre idea తో జరిగేది కాదు. "నేను బాబాను ఇలా స్తుతిస్తూ, పూజిస్తూ, దర్శిస్తూ ఆనందిస్తాను" అని మన Ideaతో, మన ఇష్టంతో ఆస్వాదిస్తే present లో ఉన్న బాబాను ఆస్వాదించినట్లు కాదు. మన ఇష్టాన్ని మనం ఆస్వాదించినట్లు అవుతుంది. కాబట్టి ఏ ఇష్టాన్ని ప్రస్తుత క్షణంమీద పడనీయక, ప్రస్తుత క్షణంలో మనతో అనుసంధానంలోకి వస్తున్న భగవంతుడిని, ఆయన చర్యను ప్రశ్నించక, శోధించక ఆస్వాదించటమే presentలో ఉండటం. present లో ఉండమంటున్నారు కానీ ఆస్వాదనలో ఉండమనటం లేదు. ఎందుకంటే మనం ఆధారపడేది ఆస్వాదనా ప్రదాత అయిన భగవంతుడి మీద. present లో ఉంటూ ఆస్వాదించటం అంటే ఏమిటి? దానిని ఎలా confirm చేస్తారు? అంటే: present లో మనం ఉండి ఆస్వాదిస్తూ ఉంటే, ఆ ఆస్వాదనను మనం తిరిగి express చేయగలం. present లో ఏమి జరుగుతోందో ప్రతీదీ మనకు అందుతుంది. జీవి చాలా Alert గా ఉంటుంది. ప్రమాదాల మీద, గోతుల మీద ధ్యాస లేకపోయినా ప్రమాదాల బారిన పడకుండా, గోతిలో పడకుండా పక్కనుంచి సహజంగా వెళ్ళిపోతుంది. దాని కారణం present లో ఉన్న జీవికి, ఆ జీవి ఎక్కడ ఉన్నా సరే, ఆ జీవి స్పృహకి ముల్లోకాలలో జరిగే data అందుతూ ఉంటుందో, ఆ data ప్రకారం అతను alert లో ఉంటాడు. ఆ data ఏంటి? అని బుద్ధికి తెలిసి సంకేతాలు శరీరానికి అంది alert అవటం కాదు. సహజంగా బుద్ధితో సంబంధం లేకుండానే

alert గా ఉంటాడు. Alert గా ఉండి present లో ఉంటూ ఆస్వాదిస్తాడు. ఆ ఆస్వాదనను ఎదుటివారికి అర్థం అయ్యేలా express చేయగలడు. ఆ ఆస్వాదనా ప్రభావాన్ని అందరికీ రుచి చూపగలరు. ఏమి ఆస్వాదిస్తున్నామో చెప్పలేనప్పుడు మనం present లో లేనట్లే. present లో లేము అంటే ఎక్కడో ఉన్నాం. ఎక్కడ ఉన్నా అక్కడ ఉన్న బాబానే కదా ఆస్వాదిస్తాం. అంటే, వెనకో ముందో ఉన్న బాబాను ఆస్వాదించటం కాదుగా మన పని. నెమరు వేసుకోవడానికి మనం పశువులం కాదుగా! నువ్వు past లో ఉన్నా, future లో ఉన్నా బాబా అక్కడా ఉన్నారు. కానీ past లో బాబా చర్య complete అయి దాని తాలూకు గుర్తే ఉంటుంది. అది మనలను బాబానుండీ deviate చేసి దుర్బుద్ధి పుట్టిస్తుంది. Future లో బాబా ఉన్నా అక్కడ, బాబా చర్య start కాలేదు, కాబట్టి ఎదురుచూపు ఉంటుంది. ఆ ఎదురుచూపు ఆశ పుట్టించి, మన చూపును బాబామీద నుండీ deviate చేసి దుర్బుద్ధి పుట్టిస్తుంది. ఇలా present లో లేకపోవటం వల్ల బాబా పట్ల మన attention deviate అవుతుంది. present లో ఉండటం వలన, మనం undivided attention తో బాబానే చూస్తాము. చూపు మన మీదకి, మన progress మీదకి, ఇతరుల మీదకి పోదు. అప్పుడు దుర్బుద్ధి పుట్టదు. సద్బుద్ధి నిలిచి ఉంటుంది.

2. **దుస్థితి:** "మనం మనగా" ఎదిగే దశలో మనకు పట్టే మరో చీడ దుస్థితి. దుస్థితి అంటే ఏమిటో, దానికి విరుగుడు ఏమిటో తెలుసుకుందాం!

మనం మన యజమానిని చూసుకుంటూ, ఆయన మీద ఆధారపడి ఉండటం మన స్థితి. కానీ మనం ఒక్కోసారి ఒక విషయం లేకపోతే ఉండలేమా అనిపిస్తుంది. లేదా ఒక విషయం ఉంటే ఉండలేమా అనిపిస్తుంది. ఈ అనిపించటమే మనకు మరో విషయం ఆధారమవ్వడమే మన దుస్థితి. "ఈ కష్టం తొలగితేనే నేను ప్రశాంతంగా ఉండగలను ఈ పని అయిపోతేనే నాకు మనశ్శాంతి. ఇది సాధిస్తే కానీ నాకు నిద్రరాదు" ఇదంతా దుస్థితే. ప్రాపంచిక విషయాలు జ్ఞానంతో వదిలేసినా, ఆధ్యాత్మిక



విషయాలను వదిలేయలేము మనము. "ఎప్పుడూ బాబాను చూడాలి" అందుకు కుటుంబం అడ్డం అనుకోవటం "కుటుంబంలో ఉన్నా బాబాను చూడవచ్చు" అని కుటుంబంలో ఇరుక్కుపోవటం, "బాబాని పూజించందే నాకు తెల్లారదు" అని పూజలో పడిపోవటం, "పూజ అక్కర్లేదు" అనుకుని పూజతో పాటు బాబాను వదిలేయటం, subject తెలుసుకోవాలని అన్వేషించటం, తెలిసాక subject పై ఆధారపడటం, స్థితిగతులపై, స్వప్నాలపై, మహిమలపై ఆధారపడటం ఇవన్నీ కూడా దుస్థితి లక్షణాలే. యజమానిపై కాక యజమాని విషయాలపై ఆధారపడటం దుస్థితి. ఈ దశలో మన ఎదుగుదల కూడా పూర్తి కాలేదు కాబట్టి, మనపై మనం ఆధారపడటం కూడా దుస్థితే.

**దుస్థితికి విరుగుడు:**

"ఇది ఇంతే" అని ఏ విషయాన్నైనా నిర్ణయించటం మానేయాలి. తీర్పు చెప్పటం మానేయాలి. బాధ్యత స్వీకరించటం మానేయాలి. ఇది నాది అనుకోవటం మానేయాలి.

ప్రతి విషయానికి బాధ్యత వహిస్తే, ఆ బాధ్యత మనలకు మన స్థితినుండీ మరలుస్తుంది. కాబట్టి ఏ విషయాన్ని అయినా బాబాకు అప్పచెప్పితే మనం మన స్థితిలో సదా ఉండవచ్చు.

బాబాకు అయినా ఆ విషయాన్ని పదే పదే వినిపిస్తూ, బాబాకు మనకు మధ్య ఆ విషయం ద్వారా link ఏర్పర్చుకోకూడదు. ఎంత negitive అయినా జరుగుతుందేమో అని అనిపించినా, బాబా ఆజ్ఞ లేనిదే ఏమీ జరగదు. ఎంతో positive అయినా జరగాల్సిఉండి జరగకుండా ఆగిపోయిందని బాబాకు మనం ఎంత విన్నవించినా, బాబా ఇష్టానుసారమే అది జరుగుతుంది. అంటే మంచి చెడు బాబా ఇష్టానుసారమే ఏదైనా జరుగుతుంది. కాబట్టి మంచి జరగటం లేదని బాధపడి, చెడు జరగబోతోందని

భయపడి మనకు మంచి, చెడులను ఆధారం చేసుకోవద్దు. మనకు ఆధారం మన భగవంతుడు. ఆయన మీద ఆధారపడటం మన స్థితి. నాది అనుకుంటే అది హెచ్చుతగ్గులుగా కనబడి మనలను ఆడిస్తుంది. భగవంతుడికీ నాకే సంబంధం అనుకుంటే ప్రతిదీ నీ వెనకాల పడి వస్తుందిగా!

పక్కవారి విషయాలు కానీ, మన విషయాలను కానీ తీర్పు చెప్పటం మానేయాలి. ఎందుకంటే బాబా దృష్టిలో ఏది ఎందుకు correct అన్నది మనమేమి చెప్పగలం. బాబా వారిని ఏంటి వదిలేసారు అనో, కాపాడుతున్నారు అనో, ధ్యాస మరలి స్థితి తప్పుతాం. బాబా కోసమే చేస్తున్నాం అనుకుంటూ ప్రతి దానికీ responsible feel అవ్వకూడదు. ఎప్పుడూ constant గా continuous గా స్థితిలో ఉండాలి అంటే దేనికీ responsible feel అవ్వకూడదు. ఎవరినీ judge చేయకూడదు. తటస్థంగా ఉండాలి.

ఒక్కమాటలో చెప్పాలి అంటే: **తీర్పులో తటస్థంగా ఉంటూ, విషయంవైపు కాక, బాబా పార్టీలో ఉంటే, దేనినైనా తీసేసేది అనుభవింపచేసేది బాబా అని ఉంటే దుస్థితిలో పడనే పడం.**

**3.దౌర్భాగ్యం:** "మనం మనగా" ఎదిగే దశలో మనకు పట్టే మరో చీడ దౌర్భాగ్యం. దౌర్భాగ్యం అంటే ఏమిటో, దానికి విరుగుడు ఏమిటో తెలుసుకుందాం! దాని కన్నా ముందు మన సౌభాగ్యం తెలుసుకుందాం. మనల్ని మనం అఖండ పరిపూర్ణ పరబ్రహ్మకు అప్పచెప్పుకుని, ఆయన స్వరసత్తా మనలో ఉండి, మన ద్వారా, మనకి తెలియని పని చేయిస్తుంటే ఆ result నీ, credit ని ఆస్వాదించటం మన భాగ్యం. మనకు తెలియని పనిని, మన knowledge తో పనిలేకుండా మనమే చేయడం మన భాగ్యం. మన ప్రమేయం లేకుండా అంటే మన involvement లేకుండా చేసే ప్రతి పనికి, దానంత అది జరుగుతున్న ప్రతి పనికి, దాని ఫలానికీ మనకు సంబంధం



లేదు. కర్మతోనూ, కర్మఫలాలతోనూ సందర్భం లేదు. భగవంతుడు మనలో ఉండి పనిచేస్తున్నప్పుడు, ఆ పని trace out కాదు. మనకు కర్మఫలాలని అంటించదు.

**కర్మఫలాలు మిగలకుండా పని చేయడం యజమాని ఒక్కడికే సాధ్యం. ఆయనను మనలో పనిచేయనిస్తే మనకు కర్మఫలాలు అంటవు. మిగలవు. అది మనకు మహాభాగ్యం కదా!**

ఎవరు చేసింది వారు అనుభవించాలనే ఈ లోకంలో, మనచేత సమర్థవంతంగా పనిచేయిస్తూ, ఆ పనిని కాక, ఆయననే అనుభవింప చేస్తున్న యజమాని మనకు ఉండటం మన భాగ్యం. let "it" work అన్న concept మనకు అందిన వరం. కానీ ఆ "It" ని మన ఇష్టప్రకారం నడిపించటం మన దౌర్భాగ్యం. మనం ఏర్పర్చుకున్న ఇష్టాయిష్టాల ప్రకారం, మన మనసు ప్రకారం ఆ "It" నడుస్తోంది. "జయమని జైసాభావా, తయాతైసానుభావా" అని బాబా కూడా మన ఇష్టప్రకారం చేస్తున్నారు. దీని వల్ల జరిగే నష్టం ప్రాపంచిక విషయాలలో కన్నా ఆధ్యాత్మిక విషయాలలో ఎక్కువ. దీనివలన మనకు జరిగే పెద్ద నష్టం: <u>మనం చేరాల్సిన అంతిమ గమ్యం మన ఇష్టానుసారం ఏర్పడుతుంది.</u> కానీ మనకు తెలిసిన గమ్యానికన్నా అవల కూడా బాబా ఉన్నారు. మనం ఆయనను చేరలేం. ఉదాహరణకు ఆత్మ స్వరూపిగా మారటం మన ఇష్టప్రకారం మనం ఏర్పర్చుకున్న గమ్యం. మనలో ఉన్న divinity మనకు అదే నేర్పిస్తుంది. అదే ఇప్పిస్తుంది. అంతటితో ఆపేస్తుంది. ఆత్మకు ఎంతో అవల అఖండ పరిపూర్ణుడుగా పరబ్రహ్మ ఉన్నాడు. ఆయనను ఎవరు ఇప్పిస్తారు? మనకు ఆయన గురించిన వివరమే తెలియదు కదా! మరి భగవంతుడిని పూర్తిగా ఆస్వాదించక పోవటం మన దౌర్భాగ్యమే కదా! దానికి కారణం మనం ఏర్పర్చుకున్న ఇష్టం కావటం మరింత దౌర్భాగ్యం. బాబా మనకు ఇంకా ఉంది అని తెలియచేస్తూనే ఉంటారు కానీ అది మనకు భ్రాంతిలాగా కనిపిస్తుంది. అది మన

దౌర్భాగ్యం. కానీ మనం శరణాగతిని continue చేస్తే బాబా స్వరం వింటాం. ఒకవేళ పొరపాటున వినకపోయినా, బాబా కంటెగా ఉన్నారు కాబట్టి జీవితాంతం మనలను హెచ్చరిస్తారు! అదీ వినలేక పోతే మనలని ఎవరూ బాగుచేయలేరు.

దౌర్భాగ్యానికి విరుగుడు:

ఇష్టాఇష్టాల్లేకుండా ఉండటం ముఖ్యంగా ఆధ్యాత్మికపరంగా ఏ ఇష్టాఇష్టాల్లేకపోవడం. పయనించే మార్గము, చేరాల్సిన గమ్యం వీటిలో ఇష్టాఇష్టాలు అసలు ఉండకుండా ఉండాలి. ఇందుకు జ్ఞానాన్ని కాక భగవంతుడిని ఆశ్రయించాలి. భగవంతుడంటే ఇక ఇదే అనే final conclusion లోకి రాకూడదు. "నేను భక్తుడిని" అని, "గురువును" అని, "ఆత్మ" ను అని ఏదో ఒకటిగా మనల్ని మనం అనుకుని మన divinity కి margins వేసుకోకూడదు. భగవంతుడి చేత నిజాన్ని చెప్పించుకునే ప్రయత్నం చేయాలి. **"గిరిధర్‌వాణీ ఆనందనందనం" లోని వారికి ఏదో ఒక దానిని final గా భావించే దౌర్భాగ్యానికి విరుగుడు "కృప" రూపంలో దొరికింది.** "కృప"ను adopt చేసుకోవాలి. దానికే fix అయిపోనూ కూడదు. దాని తర్వాత అడుగు బాబా వేయమంటే వేయటానికి సిద్ధంగా ఉండాలి. అంటే ఒకటి ఫలిస్తే దాన్నే అలవాటుగా చేసుకోకూడదు. బాబా మరో అడుగు నేర్పిస్తారేమో తెలీదు కాబట్టి. "కృప"ను adopt చేసుకుంటూ, బాబా వైపు ఉండాలి. ఇలా మనం మనలా ఎదిగేటప్పుడు తొలిదశలో వచ్చే దుర్బుద్ధి, దుస్థితి, దౌర్భాగ్యాల బారిన పడకుండా ఉండవచ్చు. అప్పుడు సద్బుద్ధి అనే విత్తనంలో నుంచి వచ్చి శరణాగతి అనే వేరు, సమదృష్టి అనే కాండముగా ఎదిగి, శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది యజమాని పర్యవేక్షణలో. దానికి ఏ చీడ, తెగులూ కూడా పట్టవు.

దీనివల్ల సాయుజ్యంలో సాన్నిధ్యాన్ని అనుభవిస్తాం. బాబాలో కలిసి తిరిగి మనం ఉంటూ, ఆ ఉంటున్న మనం బాబా సాన్నిధ్యంలో ఉంటాం.



5th day

**మన చెట్టు నిన్నటికి కొమ్మలు, రెమ్మలతో పెరిగి, ఏ చీడా పట్టకుండా కళకళలాడుతోంది. తర్వాత ఏమి జరుగుతుందో తెలుసుకుందాం!**

**7) తృప్తి పడకూడదు:**

ఇక్కడ మనం అనుకునే తృప్తికి definition:

**బాబా నాలో ఉన్నారు, నాతో ఉన్నారు. ఇంకేమి కావాలి? అన్న భావన! నేనే బాబా కదా ఇంక నేనేమి నేర్చుకోవాల్సింది లేదు అన్న అపోహ**

ఈ తృప్తి, స్వధర్మము అనే వృక్షాన్ని మహా వృక్షంగా ఎదగనివ్వదు. ఈ తృప్తి జీవికి రకరకాల దశలలో, రకరకాల పద్ధతిలో కలిగి, రకరకాలుగా జీవి ఎదుగుదలను ఆపుతుంది. వాటి గురించి వివరంగా తెలుసుకుందాం.

1. బాబాను విగ్రహంగా కానీ, 'గురు రూపంలో కానీ దర్శిస్తూ తృప్తి పడతాం. నామ జపం నోరారా చేసుకుంటూ, చెవులారా వింటూ, బాబా కథలు గుర్తుచేసుకుంటూ, తృప్తి పడతాం. ఇది మంచిదే. ఇలా జరగాల్సిందే. కానీ ఆ తృప్తే final అని ఆగిపోకూడదు. బాబా దర్శనంతో, నామంతో తృప్తి పడుతోంది. మనలోని negative energy
2. సూక్ష్మంలో బాబాను దర్శిస్తూ తృప్తిపడి సూక్ష్మంలో ఆగిపోతాం.
3. జ్ఞానాన్ని తెలుసుకుని తృప్తి పడి జ్ఞానిగా ఆగిపోతాము.
4. బాబాను గమనిస్తూ తృప్తి పడతాం.
5. బాబాను ఇష్టపడుతూ, ఆరాధిస్తూ పడతాము.
6. ఆత్మ గురించి తెలుసుకుని, బోధిస్తూ తృప్తి పడతాము.

7. ఆత్మను పొంది, ఆత్మ లక్షణాలతో తృప్తి పడతాము.
8. బ్రహ్మంగా మారి తృప్తి పడతాం.
9. పరబ్రహ్మంగా మారి తృప్తి పడతాం.
10. సిద్ధులతో తృప్తి పడతాం. జీవ సమాధి చెందుతాం.
11. శూన్యాన్ని చూసి final అని తృప్తి పొందుతాం.
12. చైతన్యాన్ని పొంది తృప్తి పొందుతాం.

ఈ తృప్తి పొందటం నిజమే కాని, ఆ తృప్తితో అక్కడే ఆగిపోవటము నిజము కాదు. బాబా, ఒక చిన్నపని చేసిపెడితే చాలు తృప్తి పడిపోయి, మళ్ళీ కష్టం వచ్చేదాకా బాబాని మరిచిపోతాం. జీవికి ఎంత డబ్బున్నా తృప్తి రాదు. ఎంత తిన్నా రెండో రోజుకి దాచుకోకుండా ఉండలేదు. ఎంత శారీరక సుఖాన్ని అనుభవించినా ఇంక చాలు అనుకోలేదు. ఎంత కీర్తి ప్రతిష్ఠలున్నా లోకంతో పోటీ పడటం మాని చాలు అనుకోలేదు. కానీ భగవంతుడి విషయంలో మాత్రం ఊరికే తృప్తి పడిపోతుంది. మరి అదేమి చిత్రమో!

"బాబాను ఆశ్రయించి ఏదో ఒకటి పొందాలి", అన్నది జీవి ఉద్దేశము అనుకుంటా. అది ప్రాపంచికమైనా కావచ్చు, మోక్షం అయినా కావచ్చు. ఏదో ఒకటి పొందాలని సొంత గమ్యాన్ని ఏర్పర్చుకుని వస్తారు అనుకుంటా. దానితో కోరినది పొందగానే తృప్తి పడతారు. కోరినదే కాదు ఏదో ఒకటి అందగానే తృప్తి పడతారు. దానికి కారణం భగవంతుడు అంటే "మన కోరికలు తీర్చేవాడు" అన్న జీవి భావం. భగవంతుడిపై స్వచ్ఛమైన ప్రేమ లేకపోవటం.

అయితే ఈ "తృప్తి" అన్నది మనలని dominate చేయకుండా ఉండాలంటే: మనకు ఈ క్రింది అవగాహన ఉండాలి. భగవంతుడు అంటే ఒక పుస్తకం కాదు,



చదివి అయిపోయింది అనటానికి. ఒక ప్రదేశం కాదు చూసి అయిపోయింది అనటానికి. భగవంతుడు అనంతుడు. మన దృష్టితో ఎంత దర్శించి, ఆస్వాదించినా మిగిలే ఉంటాడు. భగవంతుడు నిత్య నూతనుడు. మనం ఎంత ఆస్వాదిస్తూ ఉంటామో ఆయన అంత నూతనత్వాన్ని సంతరించుకుంటాడు. భగవంతుడు అనేక భంగిమలలో ఉన్నాడు (multi dimensional). అంటే బాబాకు సంబంధించిన ఒక విషయాన్నే మనం చూస్తే ఆయన ఎన్నో రకాలుగా అర్థమవుతారు. "బాబా నాలో ఎలా ఉన్నారో. నేను బాబాలో అలా ఉండాలి. బాబా అనంతుడు కాబట్టి, నేను అనంతంగా ఎదగాలి" అని అనుకోవాలి.

"తృప్తి" అనే నా ప్రభావం నాపై పడకుండా, యజమాని ప్రభావం నాపై పడాలి" అనుకోవాలి. "నేను నా తెలివితో, నా ప్రజ్ఞతో, నా అవగాహనతో బాబాను అర్థం చేసుకుని తృప్తి పడితే, చెంబు నీళ్ళతోనో, బిందె నీళ్ళతోనో సరిపెట్టుకున్నట్లు అవుతుంది. అలా కాకుండా బాబానే నిరంతరం దయతో నామీద వర్షించమని అడిగి, వర్షిస్తున్నది పీల్చుకుని ఆనందించే సత్తా ఇవ్వమని అడగాలి." అని నిశ్చయించుకోవాలి, అడగాలి. "బాబా నాకు ఎడతెగకుండా మీ ఆస్వాదన ఇవ్వండి" అని అడిగి తృప్తి పడక, "ఆస్వాదించ కల్గే సత్తాను ఇవ్వండి" అని అడగాలి. "బాబాను నేను ఆస్వాదిస్తే చాలు" అని తృప్తి పడిపోకుండా తిరిగి దానిని బాబాకు express చేస్తూ, ఆ ఆస్వాదనను share చేసుకోగల్గే ధైర్యాన్ని ప్రసాదించమని అడగాలి. ఈరోజు మనమూ సాయుజ్యంతో తృప్తి పడిపోయి ఉంటే కలిసి మనం లేకుండా పోయేవారం కదా! మనం తృప్తి పడకుండా బాబా! మీ ఆస్వాదన అఖండంగా కావాలి అంటేనే కదా ఇదంతా నేర్పిస్తున్నారు.

నా course complete అయిపోయింది. ఇక నేను పొందాల్సింది లేదు అనుకోవటమే నిజమైన భ్రాంతి

ఈ భ్రాంతి తృప్తి వల్లనే కలుగుతోంది. అదే లేకపోతే భ్రాంతికీ బ్రహ్మత్వం పడుతుంది. భ్రాంతి లేకుండా బ్రహ్మంలో కలిసిపోయి సాయుజ్యాన్ని పొందుతుంది.

చూసారా! మనం తృప్తిపడి, ఆగిపోక పోవటం వలనే కదా భ్రాంతికీ సాయుజ్యం ప్రాప్తించింది. భ్రాంతికి మోక్షాన్ని ఇప్పించాం. మనం కూడా మోక్షం ఇప్పించగలమండోయ్!

**8) అత్యాశకు పోకూడదు**

జీవితో అన్నీ చిక్కులే కదా! తృప్తి పడకూడదు అంటే దానికి ఆశ పడాలి అని అర్థమవుతుంది. ఇంకా కావాలి, ఇంకొంచెం ముందుకు వెళ్ళాలి అని ఆశ పడుతుంది. ఆ ఆశ వల్ల దొరికిన స్థలంలో భగవంతుడిని ఆస్వాదించక దొరకని place లో ఇంకా పొందాలి అని ఆశ పడుతుంది. అప్పుడు "ఉన్నదీ పోయే, ఉంచుకున్నది పోయే" అన్నట్లు అవుతుంది జీవి పని. ఉన్నచోట ఆనందించడు, లేనిచోట ఎలాగూ ఆనందించలేడు. ఆ నిమిషంలో ఉన్న భగవంతుడిని miss అవుతాడు. ఈ అత్యాశ వలన బాబాను వెతుకుతూ ఉన్నా, బాబా వాడి ఆశకు బంధించబడటం ఇష్టంలేక దొరకకుండా దోబూచులాడతారు. అత్యాశ ఉన్న జీవికి బాబా చిక్కడు, దొరకడు. దాదాపుగా, ప్రతి జీవికి ఆశ ఎక్కువే కాబట్టి బాబా పూర్తిగా దొరకలేదు. అందుకే భగవంతుడంటే చిక్కని దొరకని వాడిగా ముద్రపడిపోయింది. కానీ పద్ధతిగా ఉంటే బాబా చక్కగా చిక్కుతారు, పూర్తిగా దొరుకుతారు. ఆశ జీవిని ఎంత మూర్ఖుడిగా చేస్తుందంటే, "బాబాను మన దగ్గర మన ఇంట్లో పగలు- రాత్రి కట్టిపడేసుకోవాలి అనుకునేలా చేస్తుంది. కానీ మనం బాబా ధామంలో పగలు-రాత్రి కట్టుబడిపోయి ఉండిపోవాలి అని అనుకొనేలా చేయదు. జీవి శాశ్వతమా? బాబా శాశ్వతమా? మనం అశాశ్వతం కాబట్టి మనతో బాబా ఉన్నా, మన కాలం చెల్లాక, లంకె బిందెల్ని వదిలి వెళ్ళినట్లే బాబాను వదిలి వెళ్తాము. అదే మనం బాబాతో ఉంటే



ఆయన మనం కాలం చెల్లాక కూడా వారి ధామంలో place ఇస్తారు. ఎందుకంటే బాబా మనచేయి ఒకసారి పట్టుకుంటే వదలరు కదా! బాబానిమనతో ఉంచుకోవాలి అనుకోవటం మనం బాబా చెయ్యి పట్టుకున్నట్లు! బాబాతో మనం ఉంటే బాబా మన చెయ్యి పట్టుకున్నట్లు!

ఇంత చిన్న విషయాన్ని గుర్తించే వివేకాన్ని కూడా కోల్పోయి మూర్ఖుడు అవుతాడు జీవి అత్యాశ వలన.

కాబట్టి అత్యాశకు పోకుండా ఉండాలంటే మనకు ఉండవల్సిన అవగాహన:-

మనం ఏదో ఒకటి చేసి బాబాను పొందలేము. బాబాకు ఇష్టమైతేనే బాబా మనకి తనంతట తాను దొరుకుతారు. ఇన్నాళ్ళకు బాబాకు మనమంటే ఇష్టమయ్యే తన మర్మాన్ని, తన హృదయాన్ని మన ముందు ఉంచుతున్నారు. కాబట్టి దాన్ని adopt చేసుకుంటే బాబాను పొందగల్గుతాను. బాబాకు నచ్చిన పద్ధతి చెప్తున్నారు. దానిని నేను నాకు నచ్చినట్లు అర్థం చేసుకోకుండా బాబా పద్ధతిలో అర్థం చేసుకుని ఆస్వాదించాలి. బాబా చెప్తున్నది, చెప్తున్నట్లు నాలో దిగటానికి నేను బాబాను పూర్తిగా నమ్మాలి. మర్మం నాలో దిగటానికి నేను ఎప్పుడూ ఖాళీగా, alert గా, సందేహ రహితంగా ఉండాలి. ఇప్పుడు నేను ఆశ పడాల్సిన అవసరం లేదు. బాబా ఆయనంతట ఆయనే అందుతున్నప్పుడు నేను దేనిని ఆశించాలి?" అనుకోవాలి.

సహజంగా స్త్రీలకు తృప్తి ఉండదు. ఆశ ఎక్కువ. పురుషులు తృప్తి తొందరగా పడతారు అంటారు. సహజంగా ఉన్న మాట చెప్పటం జరుగుతోంది. ఎవరైనా ఆ లక్షణాలను కలిగి లేకపోతే క్షమించండి. మీ గురించి కాదు చెప్తోంది. కానీ ఇక్కడ రెండూ పనికి రావు. ఆశ పనికి రాదు. తృప్తి పనికిరాదు. ఆస్వాదిస్తూనే ఉండాలి. ఆకలిగానే ఉండాలి. తృప్తి పడకపోవటం, ఆశ పడక పోవటం రెండూ మనం పెంచుతున్న వృక్షానికి ఎరువులు లాంటివి. అవి ఇంకా వృక్షము యొక్క ఎదుగుదలని

ప్రోత్సహిస్తాయి.

ఆశ పడక పోవటం వల్ల బాబా మనని చూసి పారిపోరు. తృప్తి పడకపోవటం వల్ల బాబా మనకి సదా అందుతూ ఉంటారు. అంటే సదా మనం బాబాతోనే ఉంటాము. అది మనకు సాయుజ్యంలో సాలోక్యాన్ని ఇప్పిస్తుంది. బాబా మనతో కలిసే ఉంటారు. మనము బాబాను చూస్తూ బాబానే లోకంగా బతుకుతాము. భగవంతుడితో కలుస్తూ విడివడి ఉన్న మనకు అంతా బాబా లోకమే కనిపిస్తుంది.

6th Day

**మన చెట్టు నిన్న మహావృక్షంలా పెరిగింది. ఈ రోజు ఏమవుతుందో చూద్దాం!**

మన విత్తనం మొలకవేసి, ఏ తెగులూ, చీడ పట్టకుండా పెరిగి వృక్షమయింది. ఇప్పుడు పూత పూసింది. సదా మనం బాబాతో ఉండటం వలన బాబా లక్షణాలు అనే పూత ఏర్పడుతుంది జీవికి. అయితే ఆ పూత రాలిపోకుండా కాపాడుకోవాలి.

9. అహంకారమనే గాలికి రాలిపోవచ్చు.

10. ప్రేమ అనే మంచుకు తడిచి రాలిపోవచ్చు.

**9. పూత అహంకారమనే గాలికి రాలిపోతుంది!**

అవును! పూత పూయగానే సంబర పడలేము కదా! అది పండై చేతికి అందాలి. అందాలంటే అది రాలకుండా ఉండాలి. అంటే అహంకారమనే గాలి వీయకుండా ఉండాలి.

మనకు అహం అంటే "నేను" అన్న స్పృహ ఉండాలి. "నేను" అన్నది ఉంటేనేగా దానికి బాబా లక్షణాలు పూతగా ఏర్పడటానికి. కానీ ఆ "నేను"కు దిశానిర్దేశం చెయ్యకపోతే అహమే అహంకారంగా మారిపోయి ఆ గాలికి పూత రాలిపోతుంది.



"నేను" ఉండాలి. ఆ ఉన్న "నేను" బాబాని adopt చేసుకోవడానికి పరిమితం కావాలి. విడుదల అవుతున్న బాబాని నిక్షిప్తం చేసుకోవమే "నేను" పని. "నేను" నాది అన్న సంపదను దేనినీ ఏర్పర్చుకోకూడదు ఈ దశలో.

"నేను" అంటే శరీరం కాదు. ఇంద్రియాలు కాదు. ఆత్మ కాదు, బ్రహ్మాం కాదు, మహిమ కాదు. సిద్ధులు కావు.

"నేను" అంటే భగవంతుడితో ఉంటూ, భగవంతుడిని తోడుగా ఉంచుకుంటూ, భగవంతుడిగా మారుతున్న, భగవంతుడి ఆశ

నాది అనబడే శరీరం, ఇంద్రియాలు, ఆత్మ బ్రహ్మాం అన్నీ భగవంతుడిని ఆస్వాదించటానికి ఉపయోగపడేవే. అందుకే వాటిని సంపదలు అన్నాం. కానీ అవి సంపదలు అయినా శాశ్వతం కాదుకదా! శాశ్వతమైనది "నేనే". కాబట్టి "నేను" ను మాత్రమే గుర్తులో ఉంచుకోవాలి. "నేను"కు "నాది" అన్నది గుర్తులో ఉంటే ఆ బ్రహ్మత్వానికి, ఆత్మతత్వానికి మురిసిపోయి అహం కాస్తా అహంకారంలా మారిపోతుంది. అహంకారం "నాది" అన్న సంపద పైన పాములా కాపలా కాస్తూ ఉంటుంది. ఆ సంపద వదిలేయి "నువ్వు నువ్వుగానే" ఉండు అని ఎవరైనా చెప్తే పాములా కాటువేస్తుంది అహంకారం. "నేను" అన్నది ఉంటూ, బాబాని adopt చేసుకుంటూ ఉంటే ఆ నేనే స్వస్వరూపాన్ని పొందుతుంది. కానీ "నేను" అన్నది అహంకారంలా మారితే సంపదలో పడి "నేను" సమాధి అయిపోతుంది. ఈ "నేను" బాబాని adopt చేసుకుంటూ మాత్రమే ఉండాలి అంటే క్రింద అవగాహన ఉండాలి.

శరీరం, అంతఃకరణ, ఆత్మ, బ్రహ్మాం, ఇవన్నీ కూడా మనకు అహంకారాన్ని ఇస్తున్నాయి అంటే ఇవి నిజమైన భగవంతుడి ఫలములు కావు. భగవంతుడు ఇచ్చేవి మనపై దుష్ప్రభావాన్ని చూపవు కదా! స్వచ్ఛమైన ఫలాలు జీవికి స్వచ్ఛతనే ఇస్తాయి

కదా! మనకు side effects ఇస్తున్నాయంటే అవి బాబా ఇస్తున్న ఫలాలు కావు! దారిలో దొరికినవి మాత్రమే! వాటిని మన తలకు ఎక్కనివ్వకూడదు! నిజభగవంతుడి ఫలం ఇది కాదు! ఇంకా రావల్సింది ఉంది! దాన్ని పొందటానికి "నేను", "నేను"గా ఉండాలి. "నాది"లోకి వెళ్ళకూడదు. నా మీద ఏ దుష్ప్రభావం పడకుండా అందేదే నిజ భగవంతుడి ప్రసాదం. దానిని పొందాల్సి ఉందని తెలుసుకోవాలి! **నిజ భగవంతుడు ఇచ్చే ఫలం ఏదీ కూడా మనకు అహంకారాన్ని, దర్పాన్ని, అధికారం చెలాయించే గుణాన్ని, కండకావరాన్ని ఇవ్వవు.**

ఇది గుర్తులో ఉంటే అహం, అహంకారంగా మారక, అహంగానే ఉండి బాబాను adopt చేసుకుంటుంది. స్వస్వరూపం వచ్చేదాకా!

ఇలా "అహంకారం" అనేగాలి వలన భగవత్ పూతను పోగొట్టుకోకుండా కాపాడుకోగలం. మళ్ళీ ఒకసారి గుర్తు తెచ్చుకుందాం! ఈ దశలో "నేను" అంటే

**భగవంతుడితో ఉంటూ, భగవంతుడిని తోడుగా ఉంచుకుంటూ, భగవంతుడిగా మారుతున్న, భగవంతుడి అంశ.**

## 10. పుత్ర ప్రేమ అనే మంచుకు తడిచి రాలిపోవచ్చు.

"ప్రేమ" మంచులాగా చల్లగానే ఉన్నా అదీ పూతను రాలగొడుతుంది. ప్రేమే మనకు బాబాను చూపించింది. ఆ ప్రేమే మళ్ళీ మళ్ళీ మనకు బాబా కనిపించేలా చేస్తోంది. ఆ ప్రేమే మనలను బాబా చుట్టూ తిరిగేలా చేస్తోంది. ఆ ప్రేమే బాబాను కొంచెం కొంచెం అర్థం చేయిస్తోంది జీవికి.

- కానీ ఒక దశలో అదే ప్రేమ జీవికి, divinity కి మధ్య అడ్డు వస్తుంది. ముఖ్యంగా పూతదశలో అంటే adoption starting దశలో. Adoption బాగా



జరగాలంటే మనము బాబాని correct గా observe చేయాలి, absorb చేసుకోవాలి. సదా బాబానే చూస్తూ, చూసిన దానిన గ్రహిస్తూ ఉంటేనే త్వరగా అదిగా మారిపోతాము.

observe → absorb → adopt మూడు దానితర్వాత ఒకటి ఎంత వేగంగా జరుగుతుంటే అంత వేగంగా adoption వస్తుంది. adopt చేసుకుంటూ ఉండాలి. మళ్ళీ అదే క్షణంలో observe చేస్తూ ఉండాలి. ఇది ఎంత క్రమబద్ధంగా త్వరితంగా జరుగుతుందో అంత త్వరగా స్వస్వరూపాన్ని పొందవచ్చు. అంటే పూత పంట అవుతుంది. అయితే భగవంతుని ప్రేమిస్తున్న జీవి, బాబాని చూడాలని కలలు కంటూ, మాట్లాడాలని మాట్లాడుతూ, పూజించాలని పూజిస్తూ, కీర్తించాలని కీర్తిస్తూ ఏదో ఒకటి చేస్తూ తన ప్రేమను తనే ఆస్వాదిస్తుంది. ఈ ప్రేమ వల్ల అహంకారమూ వస్తుంది. ఎలా అంటే:

జీవి ప్రేమిస్తూ, ప్రేమని వ్యక్తపరుస్తూ, వ్యక్త పరిచిన ప్రేమకు తను పులకిస్తూ, ప్రేమలో పడి మునిగిపోతోంది. ఇవన్నీ చేస్తోంది జీవే కదా! జీవి ప్రేమ, జీవి expression, జీవి పులకింత అంతా జీవివే కదా! అంటే అంతా "నాది" అన్న section లోవే కదా! "నాది" అంటే అహంకారమేగా! అంటే అహం సమాధి అయినట్లేగా! అంటే పూత రాలినట్లేగా!

ఇలా "ప్రేమ" అన్నది బాబాని observe చేయనివ్వదు. బాబాని feel అవనివ్వదు. జీవి ఎంతసేపు తన ప్రేమను తనే observe చేస్తూ, తనే feel అవుతుంది. ఏది observe చేస్తామో అదే లోనికి ఇంకుతుంది. కాబట్టి జీవి ప్రేమే జీవికి adopt అవుతుంది కానీ బాబా adopt కారు! ప్రేమ returns కోరుతుంది. తిరిగి బాబా ప్రేమించాలని కోరుకుంటుంది. కానీ జీవి ప్రేమ బంధం అవుతుందని అక్కడ బాబా కనబడరు. దాంతో జీవి, బాబా తనను ప్రేమించటం లేదని నిరుత్సాహములోకి

వెళ్తుంది. సంతంలోకి వెళ్తుంది. బాబాతో gap ఏర్పర్చుకుంటుంది. అదే జీవి బాబాను observe చేస్తూ, absorb చేసుకుని adopt చేసుకుని స్వస్వరూపంగా మారితే, బాబానే స్వయంగా ప్రేమిస్తారు.

అయితే ప్రేమ తప్పు అనట్లేదు. ప్రేమ అవసరం. ప్రేమ బాబాను చేరే ఒక వాహనం లాంటిది. ఏ వాహనమైనా, ఎంతటి ఖరీదైనదైనా సరే, బయట park చేసి గుడిలోకి వెళ్ళాలి కదా! కాబట్టి ఈ దశలో మన ప్రేమను park చేసి, బాబాను adopt చేసుకోవాలి. ప్రేమను వదిలేయమనట్లేదు! ఎందుకంటే తర్వాత దశలో దానితోనే పని ఉంటుంది! కాబట్టి ఈ adoption దశలో, స్వస్వరూపంగా మారే time లో ప్రేమకు కాక adoption కు ప్రాధాన్యత నివ్వాలి!

ఈ విషయం తెలిసి ఉంటే చాలు! ఎప్పుడైనా బాబాను కాక ప్రేమను observe చేస్తుంటే వెంటనే మన తప్పు మనకు గుర్తుకు వస్తుంది. మనం పక్కన పెట్టిన ప్రేమే మనకు గుర్తు చేస్తుంది, మన తప్పుని. ఎందుకంటే మనలను భగవంతుడితో తెలిపేందుకేగా "ప్రేమ" పుట్టింది. కాబట్టి అది దాని పుట్టుకను సార్థకత చేసుకోవటానికి, మన బాబాకి దూరమవుతున్నప్పుడల్లా హెచ్చరిస్తుంది. అయితే మనం దానికి freeness ఇవ్వాలి. పక్కన పెట్టుకుంటే అదే free అయి హెచ్చరిస్తుంది. అదే మనం దానిని feel అవుతూ observe చేస్తూ ఉక్కిరి బిక్కిరి చేసేస్తే మనం ఉద్ధరింపబడలేం. ప్రేమా సహాయం చేయలేదు. free గా వదిలేసి, బాబాను adopt చేసుకుంటూ ఉంటే, ప్రేమ మనకు సహాయం చేసి దాని పుట్టుకను సార్థకత చేసుకుంటుంది.

మన correct understanding వల్ల ప్రేమకు మోక్షం వస్తుంది.

చూసారా! మనం correct గా ఉంటే, మాయ, భ్రాంతి, ప్రేమ ఎన్ని వస్తువులు



మోక్షాన్ని పొందుతున్నాయో. ఇక్కడ ఒక చిన్న సలహా.

మనం సొంతగా ప్రేమించేయడం కాకుండా, బాబాపై నిజ ప్రేమను ఇంకా, ఇంకా, ఇంకా పుట్టించాలని బాబాని వేడుకోవాలి. అప్పుడు బాబా ప్రమేయం వల్ల పుట్టిన "ప్రేమ" మనకు వాడుకోవటం రాకపోయినా అది వాడబడుతుంది మనకు.

ఇలా పూతను ప్రేమ, అహంకారం బారి నుంచి కాపాడుకోవచ్చు. ప్రేమ, అహంలకు సరైన నిర్దేశం లభించినప్పుడు మనకు సాయుజ్యంలో సారూప్యం లభిస్తుంది. అంటే కలిసి ఉన్న జీవి, దేనితో కలిసిందో ఆ బాబా యొక్క రూపాన్ని పొందుతుంది. బాబా మనలో ఉన్నారు. మనం బాబా రూపాన్ని పొందుతున్నాం.

**7th day** మన చెట్టుకు పూత పూసి, నిలిచిన తర్వాత ఏమి అవుతుందో చూద్దాం!

మన చెట్టుకు పూత పూసింది. పూత నిలిచింది. కాయ అయింది. ఆ కాయ పండులా అవ్వాలి. ఇంక ఆ పండులో రంగు, రుచి, సువాసన ఉండాలి. అవి అహం, ప్రేమ, శరణాగతి వల్ల వస్తాయి.

**11. అహం వల్ల పండుకు రంగు, 12) ప్రేమ వల్ల రుచి, 13) శరణాగతి వల్ల సువాసన వస్తాయి.**

ముందు episode లో ప్రేమ, అహం side effects ఇస్తాయి అని చెప్పి, ఇప్పుడే అవే రంగు, రుచి ఇస్తాయి అంటే నమ్మబుద్ధి కావట్లేదా? నమ్మకం కలిగేలా చెప్పుకుందాం!

అహం వల్లరంగు:

అహాన్ని నిలుపుకుని దానికి బాబాని adopt చేసుకున్నాం కదా! బాబా బాగా adopt అవుతూ, అవుతూ ఉండటం వల్ల మనం బాబా రూపాన్ని పొందాం!

అంటే భగవంతుడి నుంచీ విడివడ్డ మనం తిరిగి భగవంతుడి రూపాన్ని పొందాం! అంటే చూడటానికి మనిషిలాగా కనబడుతున్నా మన సొంత రూపాన్ని మనం పొందాం! మనం స్వస్వరూపాన్ని పొందాం! బాబా మనలో ఉన్నట్లే, స్వస్వరూపాన్ని పొందిన మనం బాబాలో ఉన్నాం! మనం అనుభవిస్తున్న ఫలపు రంగు రూపురేఖలు స్వస్వరూపంగా మారిన ఆహానివే. అందుకే పండుకు రంగు ఆహానిదే!

ఆ రంగు బాగా నిలవాలి అంటే:

స్వస్వరూపం పొందాక కూడా, ఇంకా మనం ఆహానికి బాబాని adopt చేస్తూ ఉండాలి. ఎందుకంటే ఇప్పటిదాకా వెలువడ్డ, తెలియబడ్డ బాబాని పూర్తిగా adopt చేసుకున్నాం. కానీ బాబా అనంతుడు. ఇంకా చైతన్యంలోకి వస్తూనే ఉంటారు. నిత్యం నూతనంగా దర్శనమిస్తూనే ఉంటారు. మరి దానినీ adopt చేసుకుని up to date గా ఉండాలి కదా! అందుకే observation, absorption, adoption అన్నది continuous గా జరగాలి! లేకపోతే భగవంతుడు నిండు రంగులో ఉంటే మనం లేత రంగులో ఉంటాం! ఎందుకంటే adoption లో వెనకబడ్డాం కదా!

కాబట్టి మన adoption ఎప్పుడూ upto date గా ఉంచుకుంటేనే చక్కటి రంగు ఉన్న ఫలాన్ని ఆస్వాదిస్తాము.

### 12) ప్రేమ వలన రుచి:-

స్వస్వరూపం పొందుతున్నప్పుడు, పక్కన కాపలా పెట్టుకున్న ప్రేమే ఇప్పుడు మనకు రుచికరమైన ఫలాన్ని నోటికి అందిస్తోంది.

స్వస్వరూపం పొందాక కూడా ఇంకా adoption upto date గా చేసుకోవాలి అనుకున్నాం! కాబట్టి ఆ adoption సక్రమంగా జరిగేలా ప్రేమ కాపలా కాస్తుంది.



ఎందుకంటే "ప్రేమ" పుట్టిందే మనలో బాబాని, బాబాలో మనని నిలపటానికి కదా! ఎంతగా బాబాతో సమానంగా అన్ని లక్షణాలనీ adopt చేసుకున్నా సరే, మన "ప్రేమ" మనతో యజమాని ఉన్నాడు ఆయనే నిజం అని చెప్పిస్తుంది.

అంత దశకి వచ్చాక కూడా, యజమానిని గుర్తించి, ఒప్పుకోగల్గటమే నిజ ప్రేమ. ఫలించిన ప్రేమ. ఆ నిజప్రేమే బాబాకి, జీవికి భేదంలేక పోయినా, వినోదం కోసం, రెండిటినీ ఒకటి ఒకటిగా పక్కన పెట్టి మధ్యలో దానంతట అది తిరుగుతూ మజాని ఇస్తుంది రెండువైపులా! ఆ మజానే రుచి! అంత స్థితికి వచ్చాక కూడా, యజమాని వేరొకరు లేరు, నేనే అది అని తెలిసాక కూడా, యజమానిని యజమానిగానే స్వీకరించి, యజమానికి తద్వారా జీవికీ నిత్యజీవాన్ని ఇచ్చేది ప్రేమే! అందుకే ముందు దశలో ప్రేమను పక్కన పెట్టాలి అనుకున్నాం కానీ వదిలేయ మనలేదు! ఈ దశలో యజమాని, జీవి seperate గా లేరు. కానీ ప్రేమే యజమానిని, జీవిని పెట్టి వాటి మధ్యలో వేడుకగా ఆడుతోంది. జీవి నిత్యమూ ఎదుగుతూ నిత్య జీవిగా ఉంటారు. యజమానీ నిత్యమూ జీవిస్తూ ఉంటారు.

### 13) శరణాగతి వలన సువాసన:

**అంత స్వస్వరూప స్థితిని పొందాక కూడా, దానిని cash చేసుకోకుండా, అంటే పొందిన దానిని అనుభవిస్తూ కూర్చోకుండా, దానికి సాక్షిగా ఉండటమే శరణాగతి"**

ముందూ శరణాగతి ఉందని చెప్పుకున్నాం. ఆ శరణాగతే ఇలా develop అవుతుంది. పొందిన దానిని అనుభవిస్తూ, "నేనే" అది అని చెప్పుకుంటూ తిరగకుండా దానికి సాక్షిగా ఉంటూ, ఇంకా adoption continue చేస్తుండాలి. అప్పుడు మనం దేనికి సాక్షిగా ఉన్నామో ఆ ఖజానానే మనకు వాడబడుతుంది. అదే మనం స్వయంగా

వాడుకుంటూ ఉంటే, ముందుకు పోవటం అంటే upto date adoption మరిచి పోతాం. అదే మనం సాక్షిగా ఉంటే ఖజానానే మనకు ఉపయోగపడుతుంది. పాత విషయాలు భోగం ఎక్కిస్తుంటే కొత్తవి వచ్చి ఖజానాలో నిలుస్తాయి. ఇలా "ఖజానా" అక్షయ పాత్రలాగా మారుతుంది. మనకు భోగం ఎక్కించటానికి opne అయిన ఖజానా, వాతావరణంలో వారికీ ఉపయోగపడుతుంది. ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఈ సత్యం, మర్మము ఒకరికోసం open అయిన ఖజానాలోవే కదా! పరిమళం ఎలా నలుగురికీ వ్యాపిస్తుందో, అలా ఈ ఖజానాలోని మర్మాలు, సత్యాలు నలుగురికీ తెలియబడినాయి కదా. ఇది శరణాగతి వల్లే కదా! అందుకే శరణాగతి వల్ల సువాసన ఏర్పడుతుంది.

రంగు, రుచీ, సువాసన ఉన్న ఫలాన్ని ఆస్వాదిస్తున్నాం కదా! ఇంక ఇప్పుడు ఏ విషయాలు చర్చించవద్దు. ఈ పూట అంతా పండును ఆస్వాదిద్దాం. రేపు ఆస్వాదనలోని మెళకువలు, తెలుసుకుందాం!

ఇంత taste fruit దొరికినప్పుడు ఆనందించాలి కదా!

8th Day

**మన చెట్టుకు కాసిన కాయ పండు అయింది. తర్వాత కథ తెలుసుకుందాం!**

మొదటి రోజు అనుకున్నట్టుగా, చివరి రోజున మన చేతిలో ఫలం వచ్చింది.

అయితే మొదటిరోజు మనం ఈ subject కి స్వధర్మము అని పేరు పెట్టుకున్నాం. Title కి మనం చేర్చుకున్న దానికి ఎలా సరిపోయిందో ముందు తెలుసుకుందాం!

స్వధర్మం అంటే కేవలము భగవంతుడిని మాత్రమే feel అవటం అని తెలుసుకున్నాం. ఆ పనిని సక్రమంగా చేసామో లేదో ఒకసారి check చేసుకుందాం.



సద్బుద్ధి అనే విత్తనాన్ని నాటినప్పుడు, బాబానే feel అవ్వాలి అని నిర్ణయించుకున్నాం.

యజమానిగా స్వీకరిస్తూ బాబానే feel అయ్యాం.

శరణాగతి చేస్తూ, అన్నిటికీ ఆధారమైన బాబానే feel అయ్యాము.

దుర్బుద్ధిని కాక సద్బుద్ధిని, దుస్థితిని కాక నిజస్థితిని, దౌర్భాగ్యాన్ని కాక సౌభాగ్యాన్ని పొందాలని అర్థం చేసుకుంటూ, బాబాని feel అయ్యాం. తృప్తి పడకూడదని, బాబాని continuous గా feel అవ్వాలని అనుకున్నాం. ఆత్మాశకు పోకూడదు అని తెలుసుకుంటూ బాబాని feel అయ్యాం. అహంకారం నుంచీ, ప్రేమ నుంచీ రక్షణ పొందుతూ బాబాని feel అయ్యాం.

అహాన్ని, ప్రేమని ఉపయోగించుకుంటూ, వాటివల్ల రంగు, రుచిని పొందుతూ బాబాని feel అయ్యాం. అహం, ప్రేమ, శరణాగతిల వల్ల ఫలాన్ని పొందుతూ బాబాని feel అయ్యాం.

ఇన్ని రకాలుగా బాబాని feel అయ్యాం. ఇక ఇప్పుడు బాబాని బాబాలా ఎలా feel అవ్వాలో తెలుసుకుందాం! దానికన్నా ముందు స్వధర్మం మన ఆయుధంగా ఎలా ఉపయోగపడిందో గుర్తు చేసుకుందాం! స్వధర్మము సహాయంతో మాయని ఖండించాము. దుర్బుద్ధి, దుస్థితి, దౌర్భాగ్యంలో నుండీ బయట పడ్డాం. తృప్తి వలన వచ్చే నిర్లక్ష్యాన్ని ఖండించాం. ఆత్మాశను ఖండించాం. అహంకారాన్ని ఖండించాం. ప్రేమలో side effects ఖండించాం. ఇన్నిటిని ఖండించటానికి ఉపయోగపడిన స్వధర్మము మన ఆయుధమే కదా! ఇలా మొదటిరోజు మనం ఏది అనుకున్నామో

అదే నేర్చుకున్నాం!

ఇంక ఒక్క విషయం తెలుసుకుంటే చాలు! అదేమిటంటే–

**14) బాబాని బాబాలాగా ఆనందించాలి.**

బాబాని బాబాలాగా ఆనందించడం అంటే ఏమిటో తెలుసుకుందాం. బాబాను adopt చేసుకుంటూ బాబాలానే మారిపోయాం కదా! మరి మనం బాబా అయితే మనకేంటి లాభం? మన divinity మనకి వాడబడాలి కదా! మనంతట మనం వాడుకోకూడదు సాక్షిగా ఉండాలి అనుకున్నాం! మరి దానంతట అది వాడబడాలి. అంటే ఎలా ఉండాలి? మన divinity మనలోనుంచే మనకు సహాయం చేయాలి! adopt చేసుకున్నది application లోకి రావాలి! ప్రశ్న వస్తే సమాధానం మనకే రావాలి! మనలో నుంచే మనకు ధైర్యం, ప్రేమ, సత్యము అన్నీ అందుతూ ఉండాలి! అప్పుడు మనం బాబాగా ఉండి, బాబానే ఆస్వాదిస్తున్నట్లు. ఏదైనా పుట్టటం– గిట్టటం మనలోనే ఉండాలి. మొదలు– తుది రెండూ మన ఎరుకలో ఉండాలి. మనకు కావాల్సిన సలహా, సహాయం మనలోనుంచే తత్క్షణమే అందాలి. ఖజానా మనకు వాడబడుతూ, తిరిగి నిండుతూ, మళ్ళీ వాడబడుతూ, మళ్ళీ నిండుతూ ఉండాలి. ఇంత నిండిన ఖజానా బరువు మనమీద పడకూడదు. అంటే ఖజానా దానంతట అది మన వెనకాల ఉండాలి. రహస్యం దానంతట అది తేటతెల్లంగా మనముందు విప్పబడాలి. upto date adoption లో ఉండాలి. ఇదంతా దానంతట అది జరగాలి. జరుగుతూనే ఉండాలి. అది నిజ ఆస్వాదన.

**15) నిజ ఆస్వాదన జరగాలంటే:**

అహంకారం ఉండకూడదు. అహోస్మి మనం చివరికి వచ్చాక కూడా adoption కి నిబిహం కాబట్టి అది ఎప్పటికైనా అహంకారంగా మారకుండా ఉండేలా



చూసుకోవాలి. మన సొంత జ్ఞానం, సొంత ప్రజ్ఞ, సొంత understanding ఇవేవి అడ్డు రాకూడదు. ప్రేమ దానంతట అదే work out అవుతోంది కాబట్టి మళ్ళీ దానిని ఏదో చేసే ప్రయత్నం చేసుకోకూడదు. ఇవన్నీ "నాది" అన్న section లోవి కదా! ఇవి అడ్డురాకుండా చూసుకోవాలి అంటే అహంకారం అడ్డురాకుండా చూసుకోవాలి. మన సొంత గూటిలో మనం ఇరుక్కోకూడదు సాలె పురుగులాగా! "భగవంతుడు" అనగానే, మనం భగవత్ స్వరూపులం అనుకోగానే భగవంతునిలా behave చేసేస్తాం. అసలు బాబా ఎలా behave చేస్తారో మనకు తెలీదు. కానీ "బాబా రోషగాడు, తీర్పు చెప్తారు, ఆయనను ఒప్పుకుంటేనే స్పందిస్తారు. లేదంటే అక్కడే ఉంటారు కానీ ఆదుకోరు." ఇలాంటివి అన్నీ బాబా లక్షణాలుగా మనం అనుకుంటాం. అనుకుని అందరిమీద పెత్తనం చేయటం, తప్పులు ఎంచటం, మనకి అనుకూలంగా ఉంటే ఎగిరి గంతులు వేయటం, చిన్న తేడా వచ్చి లోపలికి అగాధంలోకి వెళ్ళడం లాంటి ప్రవర్తనలో ఉంటాము.

అయితే బాబాకు ఈ లక్షణాలు ఉన్నాయేమో కానీ బాబా అంటే ఆ లక్షణాలే కాదుగా! ఆయన అవసరానికి తగ్గట్లు అలా వ్యవహరిస్తారు మళ్ళీ తను తనలాగే ఉంటారు! ఎప్పుడూ నూతనంగా ఉంటారు! దేని ప్రభావం తనపై పడనివ్వరు. మరి మనమెందుకు బాబా అయిపోయామని, కొమ్ములు తెచ్చుకుని పెత్తనం చేయటం? అయితే పొంగి పోవటం, లేకపోతే కుంగి పోవటం లాంటి చిత్ర విచిత్రమయిన పనులు చేయటం? ఇంతా ఐతికి ఇంటి వెనకాల వచ్చినట్లు ఇంత నేర్చుకుని భగవంతుని లక్షణాలలో పడి అహంకారులుగా అయితే మామూలు జీవికన్నా హీనం అయినట్లే. కాబట్టి ఎంత భగవంతుడి లక్షణాలైనా, భగవంతుడి ప్రవర్తన అయినా మనమెందుకు చూడాలి. అవి భగవంతుడివే కానీ భగవంతుడు కాదుగా! అంటే "నాది" section లోవి కానీ "నేను" section లోవి కావుగా! కాబట్టి చిట్టచివరి

దశలో కూడా "నేను" లోనే ఉండాలి కానీ "నాది"లో ఉండకూడదు. చివరకి కూడా అహంకారం రాకూడదు. ఎందుకంటే అవి భగవంతుని లక్షణాలు, ప్రవర్తన అని మనం అనుకుంటాం కానీ బాబా కార్యార్థి అయి అలా ప్రవర్తించి ఉంటారు కానీ ఆయన నిజానికి విలక్షణుడు, నిర్వ్యాపారుడు, నిస్సంగుడు. ఆయనేదో పనికోసం చేసింది మనం కొలమానంగా తీసుకుని supreme లాగా behave చేయకుండా ఉండాలి. అప్పుడు మనం మనలా ఉండి బాబాను ఆస్వాదిస్తాము. సాయుజ్యంలో సాయుజ్యాన్ని ఆస్వాదిస్తాం. బాబాని బాబాలా ఆస్వాదిస్తాం. సహజంగా spontaneous గా చతురతతో ఉంటాం.

ఇది నిజ ఆస్వాదన. పరిపూర్ణ ఆస్వాదన.

ఈ subject వినటం సద్బుద్ధితోనే start చేసాం కాబట్టి ఎవరు ఏ స్థాయిలో శరణాగతి చేసి ఉంటే వారికి ఆ స్థాయిలో ఫలం అంది ఉంటుంది.

అంటే జీవి బాహ్యానికి శరణాగతి సక్రమంగా చేసి ఉంటే బాహ్యానికి ఫలం బానే అందుతుంది. మెలకువలో ఉన్నప్పుడు, బాహ్యేంద్రియాలు ఆస్వాదించగల్గుతాయి బాబాని. జీవి అంతరంగా శరణాగతి సక్రమంగా చేసి ఉంటే అంతర ఇంద్రియాలు బాబాని ఆస్వాదించగల్గుతాయి. కానీ అంతరంగా, బాహ్యంగా ఏక కాలంలో శరణాగతిలో ఉంటే ఆస్వాదన రెండు చోట్లా ఉంటుంది. భగవంతుడు బయట లోపల ఉన్నాడు కాబట్టి అదే నిజం. అయితే మనము ఏ మేరకు శరణాగతి చేసామో మనకు ముందు తెలీదు. కానీ ప్రాప్తిస్తున్న దానిని బట్టీ అంచనా వేసుకుని శరణాగతి సక్రమంగా చేయవచ్చు. మనం ముందే అనుకున్నాం కదా ప్రాప్తి తర్వాతే యోగ్యత వస్తుంది. కాబట్టి మనమందరము ఈ క్షణంనుచీ మనకు లభిస్తున్న ఫల ప్రాప్తిని ఆస్వాదిస్తూ, ఆ ఆస్వాదన ఏ మేరకు వస్తోందో చూసుకుని, శరణాగతిని దృఢం



చేసుకుందాం! ఇది చేస్తూనే ఉందాం! పరిపూర్ణ ఆస్వాదన వచ్చే వరకూ! వచ్చాకకూడా ఇలానే ఉందాం! బాబా అభ్యంతరం చెప్పనంత వరకూ! ఇంత నిజం విన్నాక మన ఫలాస్వాదన ఎక్కడ ఉందో మనకే అర్థమవుతుంది. correct చేయబడుతుంది. ఇంత విన్నాక ఎవరికైనా సరదాగా ఒక సందేహం రావచ్చు. అది ఏమిటంటే విత్తనం నాటాం. యజమానిని కంచెలాగా వేసుకున్నాం. తెగులు- చీడ పట్టకుండా కాపాడుకున్నాం. పూతని కాపాడుకున్నాం. రుచికరమైన పళ్ళను పండించి ఆస్వాదిస్తున్నాం. కానీ విత్తనానికి అసలు నీళ్ళే పోయలేదే? అని సందేహం రావచ్చు. నీళ్ళు ఎందుకు పోయలేదంటే, యజమానిని కంచెలాగా పెట్టుకున్నందుకు నీళ్ళు free అన్నమాట. నీళ్ళు ఆయనే పోస్తారు. యజమాని నిరాధారంగా కృపను వర్షిస్తారుగా ఇంక నీళ్ళెందుకు?

నిరాధారంగా కృపను వర్షిస్తున్న యజమానికి కృతజ్ఞతలు చెప్పుకుందాం! ఆయన కృపను ఎల్లప్పుడూ మనం అనుభవించే భాగ్యాన్ని దయచేయమని విన్నవించుకుందాం! కిందటి "ఆది గురు బ్రహ్మోత్సవాలలో" బాబాతో "God" అని పిలిపించుకున్నాం. ఆయన "గతాన్ని" దక్షిణగా ఇచ్చాం. ఈసారి బ్రహ్మోత్సవాలలో బాబాచే "స్వధర్మము" అనే ఆయుధాన్ని పొందాం! ఈసారి "నన్ను నీకు నచ్చినట్లు మలచుకో తండ్రీ!" అని మనల్ని మనం దక్షిణగా ఇచ్చుకుందాం!

గురుదక్షిణ: "అఖండ పరిపూర్ణ పరబ్రహ్మా, నన్ను నీకు నచ్చినట్లు మలచుకో తండ్రీ!"

ఏదో ఒక రకంగా ప్రతి జీవి శరణాగతి చేసాం కాబట్టే, యజమాని నిజ ఆస్వాదనకు కావాల్సిన application ను మనచేతనే పెట్టించారు. శరణాగతి ఫలం ఆస్వాదిస్తున్నాం చూసారా!

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై!


ఆది గురు గిరిధర్ వాణీ జై!

నా సమస్తానికి ప్రభువైన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీకి నా కృతజ్ఞతలు.

**- గిరిధర్ వాణి**









గిరిధర్ వాణిని దర్శిస్తున్న ప్రజలు